విలేకరులు కావలెను
ఆసక్తి కలిగిన వారు సంప్రదించగలరు
అనుభవం ఉన్న వారికే ప్రాధాన్యత,
కొత్త వారికి అవకాశం ఇవ్వబడును.
9177108128, 9966847463



# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

teenmaardesk@gmail.com

For e-Paper (Scan Now)
https://www.teenmaarepaper.com/

ములుగు | సంపుటి : 02 | సంచిక : 114 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | బుధవారం | 28 జూన్ 2023 | పేజీలు : 08 | వెల 5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.


## మక్కాలో హజ్ యాత్ర



2 లో..

## స్పా ముసుగులో వ్యభిచారం



2 లో..




2 లో..

# కేంద్రం తెలంగాణకు 2102 కోట్లు కేటాయింపు

న్యూ ఢిల్లీ, జూన్ 27 (తీన్మార్ న్యూస్): దేశంలోని 16 రాష్ట్రాలకు మూలధన పెట్టుబడి కింద రూ.56,415 కోట్లు కేంద్రం విడుదల చేసేందుకు కేంద్ర ఆర్థిక శాఖ ఆమోదం తెలిపింది. ఈ ఏడాది బడ్జెట్‌లో ప్రతిపాదించిన ప్రత్యేక సాయం పథకం కింద ఈ నిధులు కేటాయించింది. ఇందులో భాగంగా తెలంగాణకు రూ.2,102 కోట్లు కేటాయించింది. ఏపీకి మాత్రం ఈ జాబితాలో చోటు దక్కలేదు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి గానూ 'స్పెషల్ అసిస్టెన్స్ టు స్టేట్స్ ఫర్ క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్' పేరిట ప్రత్యేక పథకాన్ని కేంద్రం ఈ ఏడాది బడ్జెట్‌లో ప్రకటించింది. ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.1.3 లక్షల కోట్లు ఇవ్వాలని నిర్ణయించింది. 50 ఏళ్లకు గానూ వడ్డీలేని రుణంగా ఈ మొత్తం రాష్ట్రాలకు అందుతుంది. ఈ నేపథ్యంలో రూ.56,415 కోట్లు విడుదల చేసేందుకు ఆర్థిక శాఖ ఆమోదం తెలిపింది. ఈ మొత్తంతో విద్య, వైద్యం, నీటి పారుదుల, మంచినీటి సరఫరా, విద్యుత్, రహదారులు వంటి వాటి కోసం

ఈ పథకం కింద నిధులు అందుకోనున్న రాష్ట్రాల్లో దక్షిణాది నుంచి కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాలు ఉండగా.. కేరళ, ఏపీ మాత్రం ఈ జాబితాలో లేవు. అత్యధికంగా బిహార్‌కు రూ.9640 కోట్లు కేంద్రం రుణం మంజూరు చేసింది. 2022-23 ఆర్థిక సంవత్సరానికి ఇదే తరహా పథకాన్ని కేంద్రం ప్రవేశపెట్టింది. ఈ స్కీమ్ కింద రూ.95,147.19 కోట్లకు ఆమోదం తెలపగా.. రూ.81,915.35 కోట్లు కేంద్రం విడుదల చేసింది. కొవిడ్ అనంతరం రాష్ట్రాలు తమ మూలధన వ్యయాలను పెంచాలన్న ఉద్దేశంతో 2020-21 సంవత్సరంలో ఈ పథకాన్ని తొలుత ప్రవేశపెట్టారు.

- తీన్మార్ న్యూస్, హైదరాబాద్

### వ్యాయమ ఒప్పంద అధ్యాపకులు జేతియాను

## సస్పెండ్ చేస్తూ కేయు రిజిస్ట్రార్ ఉత్తర్వుల జారీ

హన్మకొండ కేయు, జూన్ 27 (తీన్మార్ న్యూస్) : కాకతీయ విశ్వవిద్యాలయ కాంపస్ వ్యాయమ కళాశాల ఒప్పంద అధ్యాపకులు డాక్టర్ జే జేతియాను సస్పెండ్ చేస్తూ విశ్వవిద్యాలయ వ్యాయమ కళాశాల ప్రిన్సిపాల్ కు రిజిస్ట్రార్ ఆచార్య టి శ్రీనివాస రావు ఉత్తర్వులు జారి చేసారు. డాక్టర్ జే జేతియ పై కొన్ని వార్తా పత్రికల్లో అతనిని పోలీస్లు అరెస్ట్ చేసి, జ్యూడిషల్ కస్టడీకి పంపినట్టు వచ్చిన వార్తల నైపధ్యంలో ఆయనను సస్పెండ్ చేస్తునట్టు ఆచార్య టి శ్రీనివాస రావు ఆ ఉత్తర్వులులో పేర్కొన్నారు.





## శాస్త్రీయ ఫలితాల ద్వార సమాజానికి ప్రయోజనం చేకురాలి




2 లో..

## స.హా చట్టం అమలుకు వెంటాడుతున్న నిర్లక్ష్యపు నీడలు..?

- సమాచార అధికారి పేరు ఊసే లేద
- అప్పిలేట్ అధికారి పేరుకు పొంతనే
- ఇది విద్యా శాఖ తీరు
- ఆర్టీఐ సంరక్షణ కమిటీ రాష్ట్ర ప్రధాన గణేష్








## కేసీఆర్ కుమార్తె బాగుండాలంటే బిఆర్ఎస్ కు ఓటేయండి: మోదీ

- ప్రజలు బాగుండాలంటే బాజపాకు ఓటు వేయాలి
- ప్రతిపక్షాలన్నీ ఒకచోట చేరాయి
- భాజపాకు కార్యకర్తలే అతిపెద్ద బలం
- పతి కార్యకర్తకు దేశ ప్రయోజనాలే ప్రధానం



## ఒక్క సీటు వచ్చినా

### రాజకీయాల నుంచి తప్పుకుంటా - ఠాక్రే



మహారాష్ట్ర, జూన్ 27 (తీన్మార్ న్యూస్) మహారాష్ట్రలో బీఆర్ఎస్ కు ఒక్క సీటు వచ్చినా తాను రాజకీయాల నుంచి తప్పుకుంటానని తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జి మాణిక్ రావు ఠాక్రే అన్నారు. కేసీఆర్ మహారాష్ట్ర టూర్‌తో ఒరిగేదేమీ లేదని అన్నారు. బీజేపీకి బీఆర్ఎస్ బీ టీమ్‌గా మారిందని, భవిష్యత్తులో బీఆర్ఎస్‌తో కాంగ్రెస్ పొత్తు ఎట్టి పరిస్థితుల్లోనూ ఉండబోదని స్పష్టం చేశారు. తెలంగాణలో దోచుకున్న సొమ్ము అంతటిని మహారాష్ట్రలో ఖర్చు పెడుతున్నారని, ఇటీవల కర్ణాటక ఎన్నికలకు కూడా డబ్బులు పంపారని ఆరోపించారు.

## ఈటల రాజేందర్‌ను

### చంపేందుకు కుట్ర జరుగుతుంది : జమున

- కుట్ర జరుగుతోందని జమున ఆరోపన
- కౌశిక్ రెడ్డి మాటల వెనక కేసీఆర్ ఉన్నారు



2 లో..

## కేసీఆర్ డ్రామాలు వద్దు.. శివసేన ఎంపీ స్ట్రాంగ్ వార్నింగ్

- కేసీఆర్ వ్యూహాలపై జాతీయ పార్టీల నజర్
- మహారాష్ట్ర పర్యటన జాతీయ రాజకీయాల్లో హాట్ టాపిక్
- మహారాష్ట్రలో కేసీఆర్, కాంగ్రెస్ మధ్య పోరు



2 లో..

## పదేపదే ఓట్లువేసి మోసపోతున్న
# గాడిదులకు ఈ నీతికథ

–ఎస్. ఆర్. ఆంజనేయులు



ఆకలితో ఉన్న సింహం నక్కతో ఇలా అన్నది.. ఏదన్న జంతువుని తీసుకురా లేకపోతే నిన్ను తింటాను అన్నది. నక్క వెతగ్గా వెతగ్గా.. ఒక గాడిద కనబడింది. సింహం నిన్ను తన వారసుడిగా ఈ అడవికి రాజును చేస్తానన్నది నాతో రా అన్నది. గాడిదను చూడగానే దాడి చేసి దాని చెవులు కొరికేసింది. గాడిద పారిపోతూ నక్కతో కోపంగా ఇంత మోసం చేస్తావా అన్నది. పిచ్చిదానా..! కిరీటం పెట్టడానికి చెవులడ్డమని కోరికిందంతే ఏం సందేహించకు అని నచ్చ చెప్పి మళ్ళీ తీసుకొచ్చింది. ఈసారి దాడిలో దాని తోక దొరికితే కొరికి తెంపేసింది. మళ్ళీ పారిపోతూ కోపంతో బాధతో వెంట వస్తున్న నక్కతో మళ్ళీ మోసం చేశావు కదూ నక్క ఛీ ఛీ అదేం లేదు. నిన్ను సింహాసనం మీద కూర్చోబెట్టడానికి తోక అడ్డమని కొరికేసిందంతే అన్నది. సరే అని మళ్ళీ వచ్చిన గాడిదని సింహం చంపేసి నక్కతో దీని చర్మం వలిచి మెదడు, గుండె, పేగులు, ఊపిరితిత్తులు తీసుకురమ్మన్నది. నక్క మెదడు తాను తినేసి మిగిలినవి పట్టుకొచ్చింది. అవి చూసి సింహం వీటిలో మెదడేది అని అడిగింది. నక్క ప్రభూ దీనికి మెదడే లేదు. ఉండి ఉంటే మీరు దాడి చేస్తున్నా మళ్ళీ మళ్ళీ మీ దగ్గరకు వచ్చేది కాదు కదా..! అన్నది. నిజమే అన్నది సింహం.

నీతి: ప్రతి 5 సంవత్సరాలుకు ఒక్కసారి ఎన్నికలు రాగానే దోపిడిదారులు, అవినీతిపరులు పోటీ చేస్తుంటే, యూహ రచన చేతున్నా నక్కలాంటి నాయకుల గొప్పదనం కాదు. పదే పదే వాళ్ళ మాటలు నమ్మి ఓట్లేసే గాడిదలదే

# కేసీఆర్ కుమార్తె బాగుండాలంటే బిఆర్ఎస్‌కు ఓటేయండి: మోదీ



**భోపాల్, జూన్ 27 (తీన్మార్ న్యూస్):** కేసీఆర్ కుమార్తె బాగుండాలంటే భారాసకు ఓటువేయాలని, ప్రజలు బాగుండాలంటే మాత్రం భాజపాకు ఓటు వేయాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. మధ్యప్రదేశ్ లోని భోపాల్‌లో నిర్వహించిన మేరా బూత్ సబ్‌సే మజ్‌బూత్ కార్యక్రమంలో ప్రధాని మోదీ పాల్గొని దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా కుటుంబ పార్టీలపై మాట్లాడుతూ.. తెలంగాణ సీఎం కేసీఆర్ కుటుంబంపై విమర్శలు గుప్పించారు. అదే విధంగా ఇటీవలి విపక్షాల భేటీపై ధ్వజమెత్తారు. అవినీతిపై చర్యలు తీసుకోవడంతోపాటు 2024 ఎన్నికల్లో భాజపా గెలవనున్న నేపథ్యంలోనే ప్రతిపక్షాలన్నీ ఒకచోట చేరాయి. ఆ పార్టీలన్నీ అవినీతి, కుంభకోణాలకు హామీ ఇస్తాయి. నేను మాత్రం అవినీతిపరులను వదిలిపెట్టేదే లేదన్న హామీ ఇస్తున్నా అని వ్యాఖ్యానించారు. భాజపాకు కార్యకర్తలే అతిపెద్ద బలమని మోదీ పేర్కొన్నారు. తాము ఏసీ గదుల్లో కూర్చొని ఆదేశాలు జారీ చేయమని ప్రజలతో మమేకమయ్యేందుకు కఠిన వాతావరణ పరిస్థితులనూ ధైర్యంగా ఎదుర్కొంటామని తెలిపారు. పార్టీకి చెందిన ప్రతి కార్యకర్తకు దేశ ప్రయోజనాలే ప్రధానం. పార్టీకన్నా దేశమే పెద్దది అని ప్రధాని మోదీ అన్నారు.

# మక్కాలో హజ్ యాత్ర ప్రారంభం

**తెలుగు రాష్ట్రాల నుంచి 10 వేల మంది యాత్రికులు**

**హైదరాబాద్, జూన్ 27 (తీన్మార్ న్యూస్):** ముస్లింలు అత్యంత పవిత్రంగా భావించే హజ్ యాత్ర సోమవారం తెల్లవారు జాము నుండే మక్కా పుణ్యక్షేత్రంలో ప్రారంభమైంది. ఐదు రోజుల పాటు జరిగే ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో తెలుగు రాష్ట్రాల నుంచి 10 వేల మంది పాల్గొంటుండగా, సుమారు మరో 2 వేల మంది ఇతర దేశాల్లో నివసిస్తున్న తెలుగు రాష్ట్రాల ప్రవాసీయులు పాల్గొంటున్నారు. భారత దేశం నుంచి ఈసారి అత్యధికంగా 1.75 లక్షల మందితో పాటు ప్రపంచ వ్యాప్తంగా 25 లక్షల మందికి పైగా యాత్రికులు తరలి వచ్చారు. భారతీయ యాత్రికులంతా సోమవారం తెల్లవారు జామున ప్రార్ధనల అనంతరం అహెరాం అనే తెల్లటి సాదా బట్టలను కప్పుకుని మక్కా నగర శివారులోని మీనా అనే ప్రాంతానికి వెల్లారు. అక్కడ ఐదు రోజుల పాటు గుడారాల్లో బస చేస్తూ హజ్ నియమాలను పూర్తి చేస్తారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన యాత్రికులంతా హైదరాబాద్, విజయవాడ, బెంగళూరు విమానాశ్రయాల ద్వారా ప్రత్యేక విమానాల్లో సౌదీ అరేబియాకు చేరుకున్నారు. తన జీవితకాల స్వప్నమైన హజ్ యాత్రకు రావడం అమిత ఆనందాన్ని కలిగిస్తోందని హైదరాబాద్‌లోని మెహిదీపట్నంకు చెందిన మహ్మద్ యాకుబ్ వ్యాఖ్యానించారు. హజ్ యాత్ర ప్రారంభమైన సోమవారం మధ్యాహ్నానికి మీనా లోయలో ఉష్ణోగ్రత 46 డిగ్రీలకు చేరుకుంది. గల్ఫ్‌లో ఇది సాధారణ ఉష్ణోగ్రతే కానీ, భారత్ నుంచి వచ్చిన యాత్రికులు వేడిని తట్టుకోలేక అస్వస్థతతో ఇప్పటి వరకు 49 మంది మరణించగా, అనేకమంది అనారోగ్యానికి గురవుతున్నారు. మృతుల్లో మహబూబ్‌నగర్‌కు చెందిన ఓ యాత్రికుడు ఉన్నాడు. ఇలాంటి పరిస్థితుల్లో భారత్ నుంచి వచ్చిన 300 మందికి పైగా వైద్య బృందం రోగులకు సేవలు అందిస్తోంది. భారతీయ రాయబారి సోహెల్ ఏజాస్‌ఖాన్ నేతృత్వంలోని భారతీయ అధికారుల బృందం యాత్రికుల రవాణా, ఇతర ఏర్పాట్లను పర్యవేక్షిస్తోంది.

## స.హా చట్టం అమలుకు వెంటాడుతున్న నిర్లక్ష్యపు నీడలు..?
# సం.రాలు గడుస్తున్నా బోర్డులో మారని అధికారుల పేర్లు

**సమాచార అధికారి పేరు ఊసే లేదు**

**అప్పిలేట్ అధికారి పేరుకు పొంతనే లేదు**

**ఇది విద్యా శాఖ తీరు**

**ఆర్టీఐ సంరక్షణ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల గణేష్**




**భువనగిరి జిల్లా ప్రతినిధి, జూన్ 27 (తీన్మార్ న్యూస్):** జిల్లాలోని ఓ మండల పరిస్థితి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే వేసినట్టు ఉన్నది తీరు. వివరాల్లోకి వెళ్లితే జిల్లాలోని రామన్నపేట మండల వనరుల కేంద్రం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమాచార హక్కు చట్టం – 2005 ప్రకారం కార్యాలయంలో, ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచారం బోర్డు ఏర్పాటు చేయాలి, చేసే వరకు బాగానే ఉన్నది, రామన్నపేటలో మాత్రం పౌర సమాచార అధికారి వారి పేరు, వారు ఎవరు, ఎంటి అని మరిచిరి, ఎప్పుడో పని చేసిన చైతన్య జైనీ అనే అధికారి వెళ్లిన తర్వాత నర్సింహా అనే అధికారి 6 నుండి 8 నెలలు పని చేసిన అనంతరం కే.నారాయణ రెడ్డి అధికారి విధులు నిర్వహిస్తున్నారు. ఆదలా ఉంటే ప్రస్తుతం జిల్లా విద్యాధికారిగా కే.నారాయణ రెడ్డి కొనసాగుతున్నారు. విధుల్లో చేరి దాదాపు సంవత్సరం గడిచిన కూడా అప్పిలెట్ అధికారిగా ప్రస్తుతం ఉన్న కే.నారాయణ రెడ్డి (డిఈఓ) ఉండాలి, కాని రామన్నపేటలో సమాచార బోర్డు మీద మాత్రం ఇప్పుడు ఉన్న అధికారి కంటే ఇద్దరి ముందు ఉన్న వారి పేరే దర్శనమిస్తుంది. అంటే వీరికి సమాచార హక్కు చట్టం మీద, పట్ల ఎంత అవగాహన ఉన్నదో చెప్పవచ్చు. రామన్నపేట మండల వనరుల కేంద్రం నందు కార్యాలయం డోర్ ఓపెన్ చేసే ముందు దర్శనం ఇచ్చేది సమాచార బోర్డు అయిన కూడా ఒక్క అధికారి కూడా ఇప్పటి వరకు బోర్డు మార్పు చేయలేదు అంటే అధికారులకి ఎంత అవగాహన ఉన్నదో తెలుస్తుంది, వెంటనే ఆ కార్యాలయంలో బోర్డులో మార్పు చేసి ప్రస్తుతం ఉన్న అధికారుల పేర్లు, వివరాలు బోర్డు పై వెల్లడించాలని ఆర్టీఐ సంరక్షణ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల గణేష్ మండిపడ్డారు.

# ఒక్క సీటు వచ్చినా..

**రాజకీయాల నుంచి తప్పుకుంటా - ఠాక్రే**



మహారాష్ట్ర, జూన్ 27 (తీన్మార్ న్యూస్): మహారాష్ట్రలో బీఆర్ఎస్ కు ఒక్క సీటు వచ్చినా తాను రాజకీయాల నుంచి తప్పుకుంటానని తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జి మాణిక్ రావు ఠాక్రే అన్నారు. కేసీఆర్ మహారాష్ట్ర టూర్‌తో ఒరిగేదేమీ లేదని అన్నారు. బీజేపీకి బీఆర్ఎస్ బీ టీమ్‌గా మారిందని, భవిష్యత్తులో బీఆర్ఎస్‌తో కాంగ్రెస్ పొత్తు ఎట్టి పరిస్థితుల్లోనూ ఉండబోదని స్పష్టం చేశారు. తెలంగాణలో దోచుకున్న సొమ్ము అంతటిని మహారాష్ట్రలో ఖర్చు పెడుతున్నారని, ఇటీవల కర్ణాటక ఎన్నికలకు కూడా డబ్బులు పంపారని ఆరోపించారు.

# పదో తరగతి బాలికపై ముగ్గురు అత్యాచారం
## ఆలస్యంగా వెలుగు చూసిన ఘటన

**కరీంనగర్, జూన్ 27 (తీన్మార్ న్యూస్):** పట్టణంలో దారుణం చోటు చేసుకుంది. ప్రియుడితో బాలిక సన్నిహితంగా ఉన్నప్పుడు ప్రియుడు స్నేహితులు వీడియోలు, ఫోటోలు తీశారు. అవి చూపి బాలికపై పలు మార్లు అత్యాచారానికి పాల్పడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కరీంనగర్ పట్టణంలో ఓ కాలనీకి చెందిన బాలిక టెన్త్ క్లాస్ చదువుతుంది. అదే కాలనీకి చెందిన ఇంటర్ విద్యార్థి ప్రేమ పేరిట బాలికకు దగ్గరయ్యాడు. కొన్ని నెలల కింద బాలిక, ఆమె ప్రియుడు సన్నిహితంగా ఉన్న వీడియో, ఫోటోలను సీక్రెట్‌గా తీశారు. బాలిక తల్లిదండ్రులకు విషయం చెబుతామని బెదిరించారు. లొంగదీసుకుని బాలికపై పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డారు. విషయం తెలుసుకున్న మరో ముగ్గురు స్నేహితులు బాలికను లొంగదేసుకునేందుకు ఒత్తిడి తెచ్చారు. సోమవారం సాయంత్రం బాలిక తల్లితండ్రులు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో విషయం ఆలస్యంగా వెలుగు చూసింది. దీంతో పోలీసులు బాలిక ప్రియుడితో సహా



ఆరుగురిపై పోక్సో కేసు నమోదు చేశారు. బాలికను వైద్య పరీక్షల నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు నమోదు అయిన ఆరుగురిలో ఐదుగురు ఇంటర్ చదువుతుండగా ఓ వ్యక్తి పాలిటెక్నిక్ చదుతున్నట్లు తెలిసింది

# కేసీఆర్ డ్రామాలు వద్దు..
## శివసేన ఎంపీ స్ట్రాంగ్ వార్నింగ్

మహారాష్ట్ర, జూన్ 27 (తీన్మార్ న్యూస్): కేసీఆర్‌పై శివసేన ఎంపీ సంజయ్ రౌత్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ డ్రామాలు ఇలాగే కొనసాగితే ఆయన తెలంగాణను కూడా కోల్పోవాల్సి వస్తుందని హెచ్చరించారు. మహారాష్ట్ర రాజకీయాలపై కేసీఆర్ ప్రభావం ఉండబోదన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడిన సంజయ్ రౌత్ భయంతోనే కేసీఆర్ మహారాష్ట్రకు వచ్చారని విమర్శించారు. ఆయన మహారాష్ట్రలో ప్రర్యటిస్తుండగానే బీఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ మంత్రులు, ఎంపీలు నిన్న కాంగ్రెస్‌లో చేరారని ధ్వజమెత్తారు. మహారాష్ట్రలో కేసీఆర్, కాంగ్రెస్ మధ్య పోరు నడుస్తోందన్నారు. ఎంవీఏ కూటమి బలంగా ఉందని ధీమా వ్యక్తం చేశారు.

## కేసీఆర్ వ్యూహాలపై జాతీయ పార్టీల నజర్:

బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ మహారాష్ట్ర పర్యటన జాతీయ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. కేసీఆర్ రాజకీయ వ్యూహలను జాతీయ పార్టీలు ఆసక్తిగా గమనిస్తున్నాయి. నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు విపక్ష పార్టీలన్నీ ఏకతాటిపైకి వస్తుంటే కేసీఆర్ మాత్రం మహారాష్ట్రను టార్గెట్ చేయడం వెనుక ఆయన అసలు టార్గెట్ ఏంటనే చర్చ జరుగుతోంది. దీంతో కేసీఆర్ నెక్స్ట్ స్టెప్‌పై ఉత్కంఠ నెలకొంది. ఇదిలా ఉంటే మహారాష్ట్రలో కేసీఆర్ దూకుడు పెంచడంపై కాంగ్రెస్, ఎన్సీపీ, శివసేన యూబీటీ లు స్వరం పెంచాయి.

# స్పా ముసుగులో వ్యభిచారం

**హైదరాబాద్, జూన్ 27 (తీన్మార్ న్యూస్):** నగరంలో స్పా ముసుగులో వ్యభిచారం ముఠా గుట్టు రట్టయింది. బంజారాహిల్స్‌లోని స్పా సెంటర్‌పై నార్త్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు మంగళవారం దాడి చేసి ముగ్గురు నిర్వాహకులు, 10 మంది యువతులు, 18 మంది విటులను అరెస్ట్ చేశారు. స్పా నిర్వాహకురాలిని ఏపీకి చెందిన శృతిగా పోలీసులు గుర్తించారు. రెండేళ్ల క్రితం శృతి ఎంబీబీఎస్ చదివేందుకు ఉక్రెయిన్ వెళ్లారు. ఫీజుకు డబ్బు లేకపోవడంతో నిందితురాలు వెనక్కివచ్చేశారు. ఉద్యోగాల పేరుతో యువతులతో శృతి వ్యభిచారం చేయిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. అనంతరం వారిని బంజారాహిల్స్ పోలీసులకు అప్పగించారు.

# ఈటల రాజేందర్‌ను
## చంపేందుకు కుట్ర జరుగుతుంది : జమున

**హైదరాబాద్, జూన్ 27 (తీన్మార్ న్యూస్):** భాజపా ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ను చంపేందుకు కుట్ర జరుగుతోందని ఆయన భార్య జమున ఆరోపించారు. జమున మీడియాతో మాట్లాడుతూ రూ.20 కోట్లు ఇచ్చి ఈటలను చంపిస్తానని కౌశిక్ రెడ్డి అన్నట్లు తెలిసింది. ఈటలను చంపేస్తామంటే భయపడేది లేదు. కౌశిక్ రెడ్డి మాటల వెనక కేసీఆర్ ఉన్నారు. ఇలాంటి సీఎం తెలంగాణ ప్రజలకు అవసరమా.. రూ. 20 కోట్లు కాదు.. ఓటుతో ప్రజలు కేసీఆర్ కు బుద్ధి చెప్తారు. శాడిస్టులను పక్కన పెట్టుకొని కేసీఆర్ పాలన చేస్తున్నారు. కేసీఆర్ కౌశిక్ రెడ్డిని హుజూరాబాద్ ప్రజలపైకి ఉసిగొల్పారన్నారు. ఆయన హుజూరాబాద్ లో అరాచకాలు సృష్టిస్తున్నారు అని జమున ఆరోపించారు.



# శాస్త్రీయ ఫలితాల ద్వార సమాజానికి ప్రయోజనం చేకురాలి




**హన్మకొండ, జూన్ 27 (తీన్మార్ న్యూస్):** శాస్త్రీయ పలితాలు ద్వార సమాజానికి ప్రయోజనం చేకురాలి అని కాకతీయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్ అన్నారు. విశ్వవిద్యాలయ బయో టెక్నాలజీ విభాగం, యునైటెడ్ కింగ్ డం, వేల్స్, అబెర్యస్త్వుత్ యూనివర్సిటీ సహకారంతో నిర్వహిస్తున్న 3 రోజుల అంతర్జాతీయ సదస్సు ప్లాంట్ బయో టెక్నాలజీ అండ్ జినోమ్ ఎడిటింగ్ అడ్జెంక్ట్ ఆచార్యులు ఆచార్య ఎ సదానందం అధ్యక్షతన నిర్వహించిన ప్రారంభ సమావేశంలో ముఖ్య అతిదిగా విచేసి విద్యార్థులు, పరిశోధకులు, అధ్యాపకులను ఉద్దేశించి ప్రసంగించారు. హరిత విప్లవతో దేశం లో ఆహార కొరత తీరింది అన్నారు. జన్యు సవరణ (జినోమ్ ఎడిటింగ్) తో నూతన వంగడాలు ఉత్పత్తి పెరుగుదల సాధ్యం, సాంకేతిక పరిజ్ఞానం ప్లాంట్ బయో టెక్నాలజీ తో ఉత్పాదకత, పోషక విలువల పెరుగుదల జరిగింది అన్నారు, జన్యు సవరణ ద్వార జన్యు సంబందిత వ్యాదుల తగ్గింపు, తొలగింపు సాధ్యం అన్నారు, దీని ద్వార దేశంలో ఆకలి కేకలను, పోషక ఆహార లోపాలు భవిష్యత్ లో తగ్గించండానికి సాధ్యపడుతుంది అన్నారు. మరిన్ని జాగ్రత్తల తో జన్యు సవరణ ను అమలు చేసినట్లైతే మానవ అబివృద్ధి, సంక్షేమం సాధ్య పడుతుంది అన్నారు. ఈ సదస్సులో జినోమ్ ఎడిటింగ్ రెవల్యూషన్ ఇన్ లైఫ్ సైన్సు అనే అంశం పై కీలక ఉపన్యాసం చేసిన అమెరిక సంయుక్త రాష్ట్రాల జాన్ హప్ కిన్స్ యూనివర్సిటీ ఆచార్యులు ఆచార్య శ్రీనివాసన్ చంద్రసేగరాన్ మాట్లాడుతూ దేశంలో చాపకింద నీరుల ఉన్న సికిలె సెల్ అనిమియా సరిచేయడానికి, తగ్గించడానికి, చికిత్స చేయడానికి జినోమ్ ఎడిటింగ్ ఉపయోగ పడుతుంది అన్నారు, కూరగాయలు ముఖ్యంగా రోజు వారి వినియోగించే టమాటో సైజు, పోషక విలువలు పెంచడానికి దోహద పడుతుంది అన్నారు. జినోమ్ మార్పిడి (జెనిటిక్ ఇంజనీరింగ్) ద్వార బి.టి. కాటన్ తయారు అయింది, కాని ఈ పద్దతిని ఈ ఐరోపా మరియు ఇతర దేశాలు ఉపయోగించలేదు, కాని జినోమ్ ఎడిటింగ్ పద్దతి ద్వార ఎటువంటి నష్టాలూ రావు అని తెలియచేసారు. ఈపద్దతి ద్వార కూరగాయలు, పండ్లు ఆక్సీకరణ న చెందకుండా చేయవచ్చు అన్నారు, ముందు ముందు జినోమ్ ఎడిటింగ్ టెక్నాలజీ తో మరింత మందికి వ్యాక్సిన్ లను పండ్లు, కూరగాయల ద్వార అందచేయవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్లాంట్ బయో టెక్నాలజీ అండ్ జినోమ్ ఎడిటింగ్ సావనీర్ ను విడుదల చేసారు, ఆచార్య ఎ సదానందం అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ఆస్ట్రేలియా ముర్డాక్ యూనివర్సిటీ ఆచార్యులు ఆచార్య ఎం జి కే జోన్స్ అబెర్యస్త్వుత్ యూనివర్సిటీ ఆచార్యులు ఆచార్య లూయిస్ మూర్, ఆచార్య డైలాన్ ఫిలిప్స్‌బీ ఆచార్య హ్యు జోన్స్, రైస్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ సంచాలకులు ఆచార్య ఆర్ ఎం సుందరం, మలేసియా, మలయా యూనివర్సిటీ ఆచార్యులు ఆచార్య జెన్నిఫర్ అన్న హరికృష్ణ, సింగపూర్, నేషనల్ యూనివర్సిటీ ఆచార్యులు ఆచార్య ప్రకాశ పి కుమార్, రిజిస్ట్రార్ ఆచార్య టి శ్రీనివాస రావు, సదస్సు కో చైర్మన్ ఆచార్య ఎన్ రామస్వామి, విభాగ అధిపతి డాక్టర్ పి శ్రీనివాస్, డాక్టర్ ఎ వి రావు, డాక్టర్ టి శాస్త్రి పాల్గొన్నారు. సభ ప్రారంభంలో జ్యోతి ప్రజ్వలన చేయగా మొత్తం 120 అబ్స్ట్రాక్ట్ లు వచ్చినట్టు, మొదటి రోజు 40 మంది వివిధ అంశాల పై పోస్టర్ లు సమర్పించారు, వివిధ జాతీయ సంస్థల నుంచి 6 గురు శాస్త్రవేత్తలు ప్రో. ఆర్ఎం. సుదరం , ప్రో. ట్యాగీ, ప్రో. దానిల్ ఫిలిప్, ప్రో. ఈవి సినా, ప్రో. హిటెంద్రా కుమార్ పటేల్, డా.రాహుల్ కుమార్ వివిధ టెక్నికల్ సెషన్ లలో విస్తృత ప్రసంగం చేసారు. వీటిలో రెండు ప్లీనరీ లెక్చర్ లు, 5 విషయ సంబందిత సమావేశాలు నిర్వహించారు.

# మూన్నాళ్ళ ముచ్చేటకేనా సమాచార బోర్డు












- సంవత్సరాలు గడిచిన బోర్డులో పేర్లు మాత్రం మారేది లేదు
- సమాచార అధికారి పేరు ఊసే లేదు
- అప్పిలేట్ అధికారి విషయం పొంతనే లేదు
- ఇది విద్యా శాఖ తీరు
- సమాచార హక్కు చట్టం మీద ప్రభుత్వ అధికారులకే అవగాహన లోపం
- ఆర్టీఐ సంరక్షణ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల గణేష్ మండిపాటు

**భువనగిరి జిల్లా ప్రతినిధి, జూన్ 27(తీన్మార్ న్యూస్):**

జిల్లాలోని ఓ మండల పరిస్థితి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే వేసినట్టు ఉన్నది తీరు. వివరాల్లోకి వెళ్లితే జిల్లాలోని రామన్నపేట మండల వనరుల కేంద్రం కార్యాలయం లో ఏర్పాటు చేసిన సమాచార హక్కు చట్టం - 2005 ప్రకారం కార్యాలయంలో, ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచారం బోర్డు ఏర్పాటు చేయాలి, చేసే వరకు బాగానే ఉన్నది, రామన్నపేట లో మాత్రం పౌర సమాచార అధికారి వారి పేరు, వారు ఎవరు, ఎంటి అని మరిచిరి, ఎప్పుడో పని చేసిన చైతన్య జైనీ అనే అధికారి వెళ్లిన తర్వాత నర్సింహా అనే అధికారి 6 నుండి 8 నెలలు పని చేసిన అనంతరం కే.నారాయణ రెడ్డి అధికారి విధులు నిర్వహిస్తున్నారు. ఆదలా ఉంటే ప్రస్తుతం జిల్లా విద్యాధికారి గా కే.నారాయణ రెడ్డి కొనసాగుతున్నారు. విధుల్లో చేరి దాదాపు సంవత్సరం గడిచిన కూడా అప్పిలెట్ అధికారి గా ప్రస్తుతం ఉన్న కే.నారాయణ రెడ్డి (డిఈఓ) ఉండాలి, కాని రామన్నపేట లో సమాచార బోర్డు మీద మాత్రం ఇప్పుడు ఉన్న అధికారి కంటే ఇద్దరి ముందు ఉన్న వారి పేరే దర్శనమిస్తుంది. అంటే వీరికి సమాచార హక్కు చట్టం మీద, పట్ల ఎంత అవగాహన ఉన్నదో చెప్పవచ్చు. రామన్నపేట మండల వనరుల కేంద్రం నందు కార్యాలయం డోర్ ఓపెన్ చేసే ముందు దర్శనం ఇచ్చేది సమాచార బోర్డు అయిన కూడా ఒక్క అధికారి కూడా ఇప్పటి వరకు బోర్డు మార్పు చేయలేదు అంటే అధికారులకి ఎంత అవగాహన ఉన్నదో తెలుస్తుంది, వెంటనే ఆ కార్యాలయం లో బోర్డు లో మార్పు చేసి ప్రస్తుతం ఉన్న అధికారుల పేర్లు, వివరాలు బోర్డు పై వెల్లడించాలని ఆర్టీఐ సంరక్షణ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల గణేష్ మండిపడ్డారు.

## ప్రాథమిక పాఠశాలలో పాఠ్య పుస్తకాలు పంపిణీ చేసిన వాకిటి శ్రీహరి



**మాగనూరు, జూన్ 27(తీన్మార్ న్యూస్):**

నారాయణపేట జిల్లా, మాగనూర్ మండలం, అడివి సత్యారం గ్రామంలో దాత రామకృష్ణ సహకారంతో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పాఠ్య పుస్తకాలను మక్తల్ నియోజకవర్గ నేత, నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాకిటి శ్రీహరి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు మాట్లాడుతూ కొందరితో ఎంతో ఆస్తిపాస్తులు ఉన్న దానం చేసే గుణం కొందరిలోనే ఉంటుంది అలాంటి వారిలో రామకృష్ణ ఒకరు. ఇలాంటి సేవా భావాలు తనలో ఉన్నందుకు రామకృష్ణ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బి. నరసింహులు, మాగనూర్ మండల అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, మక్తల్ పట్టణ అధ్యక్షుడు రవి కుమార్, కొల్పూర్ రాములు, నరసింహ, హన్మంతు, రాఘవేంద్ర మరియు గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## నాటు సారా రహిత గ్రామంగా తీర్చిదిద్దడమే ప్రధాన లక్ష్యం

- మర్రిచెట్టు తండ గ్రామపంచాయతీలో దేవరకొండ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు



**దేవరకొండ, జూన్ 27(తీన్మార్ న్యూస్):**

దేవరకొండ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో మర్రి చెట్టు తండా గ్రామపంచాయతీలో నిర్వహించిన అవగాహన సదస్సులో దేవరకొండ సిఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామంలో నాటు సారా కాచిన, ముడి సరుకులు రవాణా చేసిన అది చట్టరీత్యా నేరము, శిక్ష అర్హులు అని మరియు అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని గ్రామ ప్రజలకు వారు హెచ్చరించారు. అదేవిధంగా గ్రామంలో నాటు సారా తాగిన యెడల వారి ఆరోగ్యము మరియు కుటుంబ సంసారాలు చెడిపోయి రోడ్డున పడతారని అట్టి విషయాన్ని గ్రహించాలని వారు సూచించారు, గ్రామంలో ఎవరైనా ముడి సరుకులు రవాణా చేసిన ఎడల ఎక్సైజ్ శాఖ పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని కోరారు. ముఖ్యంగా యువకులు ప్రజలకు ఇట్టి విషయంపై అవగాహన కల్పించి నాటు సారా రహిత గ్రామంగా తీర్చిదిద్దాలని, మరియు ఎవరైనా నాటుసారా కాచిన యెడల మరియు ముడి సరుకులు రవాణా చేసిన ఎడల మాకు సమాచారం అందించాలని సిఐ వెంకటేశ్వర్లు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు నేనావత్ శ్రీను నాయక్, గ్రామస్తులు ఎక్సైజ్ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలకు అండగా సర్వర్ చారిటబుల్ ట్రస్ట్



**ములుగు, జూన్ 27 (తీన్మార్ న్యూస్):**

తల్లిదండ్రులను కోల్పోయి, నిరాశ్రయులైన పిల్లలకు ఆసరాగా నిలిచి ములుగు, భూపాలపల్లి జిల్లాల సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ మానవత్వాన్ని చాటుకున్నారు. ములుగు మండలం ఇంచర్ల గ్రామానికి చెందిన శానవేని కర్ణాకర్ - కవిత దంపతులకు ఇద్దరు పిల్లలు కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తూ పిల్లలను పోషించేవారు. గతంలో తండ్రి,ఇప్పుడు తల్లిని కోల్పోయిన పిల్లలు నిరాశ్రయుల్యారు. తండ్రిని కోల్పోయి అతని ప్రేమకు దూరమైన పిల్లలను తల్లి రజిత కూలీ పని చేసుకుంటూ పోషించేది, అల్లారు ముద్దుగా చూసుకొనే తల్లి కూడా ఇటీవలే మరణించడంతో పిల్లలు ఒంటరిగా మిగిలారు. స్థానికులు సమాచారం మేరకు మంగళవారం వెళ్ళి బాధిత కుటుంబాన్ని తస్లీమా పరామర్శించారు. చిన్న తనంలోనే తల్లిదండ్రులను కోల్పోవడం పిల్లలకు తీరని లోటని, ఆమె మరణం బాధాకరమని, మృతి పట్ల సంతాపం తెలిపారు. సర్వర్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యంతో పాటు 2 వేల రూపాయలు సాయం అందించి సహృదయం చాటుకున్నారు. ఇద్దరి పిల్లలకు అండగా ఉంటానని, వారి చదువులకు సర్వర్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండేషన్ అండగా నిలుస్తుందని తస్లీమా అన్నారు. తస్లీమా వెంట సర్వర్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండేషన్ సభ్యులు, గ్రామస్థులు ఉన్నారు.

# కార్యకర్తలు ఎన్నికలకు సిద్ధం కండి



- రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే
- వ్యూహాలను, ప్రతి వ్యూహాలను దిశా నిర్దేశం చేసిన నాయిని

**వరంగల్, జూన్ 27 (తీన్మార్ న్యూస్):**

వరంగల్ పశ్చిమ నియోజకవర్గం 10 వ డివిజన్ లో స్వామి వివేకానంద స్కూల్ లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం డివిజన్ అధ్యక్షుడు శోభన బోయిన కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో 31 వ డివిజన్ న్యూ శాయంపేటలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం డివిజన్ మాజీ అధ్యక్షుడు కార్పొరేటర్ గా పోటి చేసిన అభ్యర్థి అంకేశ్వరపు సురేందర్ స్వగృహంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి హాజరై నాయకులకు దిశా నిర్దేశం చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులకు ఈ తొమ్మిదినర సంవత్సరాల్లో గుర్తుకు రాణి ప్రజలు ఇప్పుడెందుకు గుర్తుకు వస్తున్నారో ప్రజలు గమనించాలని అన్నారు. ఈ తొమ్మిదిన్నర ఏండ్లలో ప్రజల దగ్గర నుండి దోచుకోవడం, భూకబ్జాలు చేయడంతోనే వారికి సమయం సరిపోయింది. ఇక ప్రజల కష్టాలు తీర్చడానికి సమయం ఎక్కడ ఉన్నది ఈ బిఆర్ఎస్ నాయకులకి. ఉద్యమ పార్టీ నుండి వచ్చాడని ప్రజలు పలుమార్లు ఎం.ఎల్.ఆ గా గెలిపిస్తే ప్రజలకు చేసిన అభివృద్ధి శూన్యం. బిఆర్ఎస్ నాయకులు మరోసారి అధికారం చేజిక్కించుకోవడాని కోసం మాయ మాటలతో మిమ్ములను మోసం చేయడానికి మీ ముందుకు వస్తున్నారు. వారు చెప్పే కల్లిబొల్లి మాటలను నమ్మవద్దు. టి.ఆర్.ఎస్. ప్రభుత్వం. కేవలం అధికారంలోకి రావడానికి పార్టీలు ప్రజలను మభ్య పెట్టి హామీలు గుప్పిస్తున్నారు. అధికారంలోకి వచ్చాక వాటిని తుంగలో తొక్కుతారు కాబట్టి ప్రజలు గమనించాలని అన్నారు. డివిజన్ లోని ప్రతి బూత్లో యాక్షన్ ప్లాన్ అమలు చేసి ఎన్నికలకు సిద్ధం కావాలని ఈ ఐదు నెలలు అత్యంత కీలకమని అన్నారు. డివిజన్లో డివిజన్ కమిటీని వేసి వీలైనంత తొందరగా పూర్తి చేయాలి. అలాగే డివిజన్ కమిటీతో పాటు డివిజన్ అనుబంధ సంఘాల కమిటీలను పూర్తి చేయాలి. ప్రతి బూత్లో బూత్ కమిటీని వేయాలి. మీ బూత్ లోని ప్రతి వందమందికి ఒక ఇంచార్జ్ ను వేయాలి. ప్రతి బూత్ లో ముగ్గురు లేదా నలుగురు సోషల్ మీడియా క్యాండిడేట్ లను నియమించుకోవాలన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అనుసరించాల్సిన వ్యూహాలను, ప్రతి వ్యూహాలను కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, కార్పొరేటర్ తోట వెంకటేశ్వర్లు, పోతుల శ్రీమాన్, మాజీ కార్పొరేటర్ నసీం జాహాన్, అల్ ఇండియ ఎస్.సి. డిపార్టుమెంటు నేషనల్ కో-ఆర్డినేటర్ డాక్టర్ పులి అనిల్ కుమార్, జిల్లా మైనారిటీ సెల్ చైర్మన్ మిర్జా అజీజుల్లా బేగ్, జిల్లా ఎస్.సి. డిపార్టుమెంటు చైర్మన్ డాక్టర్ పి. రామకృష్ణ, జిల్లా ఒబిసి డిపార్టుమెంటు చైర్మన్ బొమ్మతి విక్రం, మంద రాకేశ్ తోట కనక రాములు, ఎన్ ఎల్లయ్య, డివిజన్ నాయకులు కనుకుంట్ల కృష్ణ, బండారి మురళి, వెల్దండి రమేష్, జి. యాదగిరి, తిరుపతి మహేందర్. తోట ప్రకాష్, మొయిన్ ఖాన్, ఎస్.కే యాకుబ్, ఇబ్రహీం, బొల్లం అశ్విన్, డివిజన్ అధ్యక్షులు గాండ్ల స్రవంతి, ఓరుగంటి పూర్ణ తక్కలపల్లి మనోహర్, కొండ నాగరాజు డివిజన్ నాయకులు కనుకుంట్ల కృష్ణ, బండారి మురళి, వెల్దండి రమేష్, జి. యాదగిరి, తిరుపతి, ఎం. అశోక్, పిండి రమేష్, పిండి రంజిత్, పిండి రాకేశ్, ఎల్కాటి రాము, వేల్పుల (లడ్డు) సాయి తదితరులు పాల్గొన్నారు.



## ఫీజుల దోపిడీ చేస్తున్న విద్యాసంస్థల దిష్టి బొమ్మ దగ్ధం

- విద్యాసంస్థల ముందు ధర్నా చేస్తాం
- ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్




**హన్మకొండ, జూన్ 27 (తీన్మార్ న్యూస్):**

జిల్లాలో విద్యార్థుల నుండి అక్రమంగా విచ్చలవిడిగా ప్రైవేట్ విద్యాసంస్థలు అధిక మొత్తంలో ఫీజుల దోపిడీ చేయడాన్ని నిరాశిస్తూ హన్మకొండ కేడిసి కాలేజీ ముందు ప్రైవేట్ విద్యాసంస్థల దిష్టి బొమ్మని దహనం చేయడం జరిగింది. అనంతరం ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ మాట్లాడుతూ ప్రైవేట్ విద్యాసంస్థలు విద్యారంగాన్ని వ్యాపారంగా మలుచుకొని విద్యార్థుల నుండి ఫీజులు వసూలు చేస్తున్న కానీ విద్యాశాఖ అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించకపోవడం చాలా బాధాకరం అని అన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థలు ఒకదగ్గర పర్మిషన్ తీసుకొని ఇంకో దగ్గర బ్రాంచీలు ఓపెన్ చేసుకొని విచ్చలవిడిగా ఫీజులు తీసుకంటున్నా కానీ ఎందుకు అధికారులు స్పందించడం లేదని అన్నారు ఏసీ నాన్ ఏసీ పేర్లతో కొన్ని విద్యాసంస్థలు విద్యార్థుల నుండి ఫీజులు తీసుకుంటున్న విద్యాసంస్థల ముందు త్వరలో ధర్నా చేస్తాం అని హెచ్చరించారు జిల్లాలో పర్మిషన్ లేకుండా ఇష్టరాజ్యాంగ నడుపుతున్న ప్రైవేట్ విద్యాసంస్థల మీద చెర్యలు తీసుకోకపోతే జిల్లాలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమన్ని చేపడుతాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏబీఎస్ఎఫ్ నాయకులు మధు గౌడ్ పవన్ వినయ్ సాయి కిరణ్ వెంకటేష్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల వాడకం నిర్మూలనకు పకడ్బందీ చర్యలు

- జిల్లా కలెక్టర్ యస్. క్రిష్ణ ఆదిత్య




**ములుగు, జూన్ 27 (తీన్మార్ న్యూస్):**

మాదకద్రవ్యాల నిర్మూలనకు పకడ్బందీ కార్యచరణ రూపొందించి అమలు చేయాలని జిల్లా కలెక్టర్ యస్. క్రిష్ణ ఆదిత్య సంబంధిత అధికారులను ఆదేశించారు. డ్రగ్స్, గంజాయి, గుడుంబా వంటి మాదక ద్రవ్యాల వాడకం నిర్మూలన అంశం పై కలెక్టర్ మంగళవారం సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎవరిని ఉపేక్షించకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. మాదకద్రవ్యాల వాడకం గ్రామ స్థాయిలో సైతం ఉండడం విచారకరమని, విద్యార్థులు మాదకద్రవ్యాల మత్తులో పడి భవిష్యత్తు పాడు చేసుకోవడం పట్ల కలెక్టర్ ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో గంజాయి సాగు చేసే వారిని గుర్తించి అత్యంత కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామాల్లో డ్రగ్స్ వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, మాదక ద్రవ్యాలు వ్యసనం ఉన్న వారిని గుర్తించాలని కలెక్టర్ సూచించారు. మాదక ద్రవ్యాలైన గంజాయి వాడేవారు ప్రతి గ్రామంలో ఉన్నారని, వారి ద్వారా సరఫరా చేసే వారిని గుర్తించి కఠినంగా వ్యవహరించాలని, ఎక్సైజ్ మరియు పోలీస్ శాఖలు ప్రణాళికాబద్ధంగా పని చేయాలని కలెక్టర్ సూచించారు. మాదక ద్రవ్యాల వాడకం నిర్మూలనలో విద్యాశాఖ కీలక పాత్ర పోషించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని అన్ని విద్యాసంస్థల్లో ఉపాధ్యాయుల ద్వారా మాదకద్రవ్యాల వాడకం వల్ల వచ్చే నష్టాల పై అవగాహన కల్పించాలని, మాదక ద్రవ్యాలు వాడే విద్యార్థులను గుర్తించి వారికి అవసరమైన కౌన్సెలింగ్ అందజేయాలనే కలెక్టర్ తెలిపారు. పాఠశాలలో వ్యత్యాసంగా ప్రవర్తించే విద్యార్థులను గుర్తించి, దానికి గల కారణాలను విచారించాలని, మాదక ద్రవ్యాలు వాడుతున్నట్లు తెలిస్తే సంబంధిత తల్లిదండ్రులకు వెంటనే సమాచారం అందించాలని కలెక్టర్ సూచించారు. మాదకద్రవ్యాల నియంత్రణకు ప్రజా ప్రతినిధుల సంపూర్ణ సహకారం తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. మాదకద్రవ్యాల నిర్మాణంపై ప్రతి నెల సమీక్ష సమావేశం నిర్వహించాలని, సరఫరా చేస్తున్న వారిపై కేసులు నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో పాల్గొన్న ఎస్ పి గౌస్ ఆలం మాట్లాడుతూ జిల్లాలో ప్రాథమికంగా ఉన్న డ్రగ్స్, గంజాయి సమస్యను గుర్తించి వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో సమస్య తీవ్రతరం అవుతుందని అన్నారు. గంజాయి హాట్ స్పాట్ లను గుర్తించాలని, గంజాయి వాడుతున్నవారి, సరఫరా చేస్తున్న వారి సమాచారాన్ని ప్రజలు సైతం సమీప పోలీసులకు లేదా ఎక్సైజ్ అధికారులకు అందజేయాలని ఎస్పీ కోరారు. జిల్లాలో ఎక్సైజ్ మరియు పోలీసు శాఖ సమన్వయంతో సర్వైలెన్స్ బృందాలను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఎస్పీ ఆదేశించారు. ఈ సమావేశంలో డిఎఫ్ఓ రాహుల్ జాదవ్, ఓఎస్డీ అశోక్ కుమార్, డిఆర్ఓ రమాదేవి, ప్రొబెషన్ అండ్ ఎక్సైజ్ అధికారి సుదీర్ కుమార్, డిఎంఅండ్హెచ్ఓ అప్పయ్య, డిఈఓ పానినీ, డి డబ్ల్యు ఓ ప్రేమలత, డ్రగ్ ఇన్స్పెక్టర్ పావని, డి ఎస్ పిలు రవీందర్, సుభాష్ బాబు, సిఐ రంజిత్ కుమార్, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## భౌతికకాయానికి నివాళులు అర్పించిన జడ్పీ చైర్పర్సన్ బడే నాగ జ్యోతి



ములుగు, జూన్ 27 (తీన్మార్ న్యూస్):

ములుగు మండలంలోని దేవగిరిపట్నం గ్రామానికి చెందిన సానికొమ్ము శ్రీనివాస్ రెడ్డి అనారోగ్య కారనాలచే మృతి చెందగా విషయం తెలిసిన ములుగు జడ్పీ చైర్పర్సన్ బడే నాగజ్యోతి వెళ్లి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతికి గల కారణలు తెలుసుకొని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ రాజ్యలక్ష్మి-రమేష్, బిఆర్ఎస్ గ్రామాకమిటి అధ్యక్షులు జోసఫ్ రెడ్డి, పెట్టం మల్లికార్జున్, శ్యామల్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## అర్థ బీసీబందు కై సర్టిఫికెట్ల విషయంలో ప్రభుత్వం పునరాలోచించాలి

- బిజెపి ఐటీ సెల్ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ కో కన్వీనర్ సుదగాని ఉదయ్ కిరణ్




భువనగిరి, జూన్ 27(తీన్మార్ న్యూస్):

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 112 బీసీ కులాలకు రిజర్వేషన్ కల్పించగా కేవలం సగం బీసీలకు మాత్రమే ప్రవేశపెట్టిన లక్ష రూపాయల స్కీం బీసీబందు కొరకు ఆదాయ సర్టిఫికెట్లు అడుగుతున్నారు అని, రాష్ట్ర ప్రభుత్వం వందల ఎకరాలు ఉన్న రైతులకు లక్షల రూపాయలను రైతుబంధు పేరిట భుమిబందుగా ఏ అధాయ సర్టిఫికెట్ అడిగి వేస్తున్నారని బీజేవైఎం నాయకులు, బిజెపి ఐటీ సెల్ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ కో కన్వీనర్ సుదగాని ఉదయ్ కిరణ్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సరైన సమయంలో సర్టిఫికెట్లు అందకపోవడంతో బీసీబందు కు అప్లై చేయని అబగ్యులేందరో ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా అప్లై చేయకుండా లక్షలలో మిగిలిపోయిన వారి ఆశలు అడియాసలు అయ్యేట్టుగా ఉన్నాయని ఉదయ్ కిరణ్ అన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రతిసారీ ఓట్ల తాయిలాలుగా రాష్ట్ర ప్రభుత్వం వరుసగా రైతు, దళిత, గిరిజన, మరియు బిసి బందులను ప్రకటిస్తూ వస్తుంది అని అన్నారు. బీసీబందు కొరకు ఇప్పటికే 5,28,800 మందికి పైగా దరఖాస్తు చేసుకోవడం ద్వారా సర్టిఫికెట్లు మరియు దరఖాస్తుల పేరిట ప్రభుత్వానికి సుమారుగా రూ. 1,85,80,000/- రూపాయల ఆదాయం మీ సేవల ద్వారా సమకూరిందని ఆయన అన్నారు. పేద ప్రజలకు ఆశపెట్టి ఊరించకుండా, ప్రభుత్వం బీసీలలోని ఏ ఏ కులాలకు కేటాయించిందో, వారికైనా పూర్తిగా ఈ యొక్క బీసీబందు పథకాన్ని మంజూరు చేసి, పేద ప్రజలను ఆదుకునెల ప్రభుత్వ యంత్రాంగం సర్టిఫికెట్ల విషయంలో పునరాలోచన చెయ్యాలని ఉదయ్ కిరణ్ ప్రభుత్వాన్ని కోరారు.

## విశ్వహిందూ-పరిషత్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ఎస్ఐ కి వినతి పత్రం అందజేత



రాజాపేట, జూన్ 27(తీన్మార్ న్యూస్):

బక్రీద్ పండుగ సందర్బంగా రాజాపేట మండల పరిసర గ్రామాలలో అక్రమంగా గోహత్యలు విచ్చల విడిగా గోవద జరుగుతున్నాయని. హిందువుల మనోభావాలు దెబ్బతీనకుండా శాంతి భద్రతలకు ఆటంకం కలుగకుండా చట్ట పరమైన చర్యలు తీసుకోగలరనీ, ఈ విషయం గురుంచి పరుమర్లు తమరికి పిర్యాదు చేయడం జరిగిందని, అయిన కూడా గోవధలు ఆగడం లేదు తగిన చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని రాజాపేట సబ్ ఇన్స్పెక్టర్ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ ప్రకండ కార్యదర్శి బూర్గు సంతోష్ రెడ్డి, రాజాపేట వి హెచ్ పీ అధ్యక్షులు బోగా జ్ఞానేందర్, జిల్లా గొరక్ష ప్రముఖ్ మార్క శ్రవణ్ కుమార్, సంయోజక్ సట్టు నాని, సాయినాధ్, సహసంయోజక్ కోయ అమర్ నాథ్, కార్తీక్, బూర్గు భాస్కర్ రెడ్డి, ఐరన శ్రీధర్, రాము, సాయి, మణి, అవినాష్, చింటూ, ప్రవీణ్, విఘ్నేష్, శివ, తదితరులు పాల్గొన్నారు.

# మాలలకు బంజారాహిల్స్ 5 ఎకరాల భూమి కేటాయించాలి





- పది కోట్ల రూపాయలు కేటాయించి నూతన భవనం నిర్మించాలి
- భాగ్యరెడ్డి వర్మ కౌస విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి
- దళిత బందులో ప్రాధాన్యత కల్పించాలి
- రాజకీయ పదవులలో వాటా కల్పించాలి
- మాల సంఘాల చీఫ్ అడ్వైజర్ రావుల అంజయ్య, వర్కింగ్ చైర్మన్ తలమల్ల రవి

వలిగొండ, జూన్ 27(తీన్మార్ న్యూస్):

వలిగొండ మండల కేంద్రంలో సాయి గణేష్ ఫంక్షన్ హాల్ లో మాల మహానాడు నాయకులు మామిండ్ల రత్నయ్య ఆధ్వర్యంలో రాష్ట్ర నాయకులు చీఫ్ అడ్వైజర్ రావుల అంజయ్య వర్కింగ్ చైర్మన్ తలమల్ల రవి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మాలలకు హైదరాబాద్ నగరంలో బంజారాహిల్స్ లో గాని, జూబ్లీహిల్స్ లో గాని, గచ్చిబౌలిలో గాని ఐదు ఎకరాల భూమిని కేటాయించి 10 కోట్ల రూపాయలతో మాలల భవనం నిర్మించాలి, భాగ్యరెడ్డి వర్మ కాంస్య విగ్రహాన్ని హైదరాబాద్ నగరంలో ఏర్పాటు చేయాలి, దళిత బంధు రెండవ విడతలో మాలలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి, హౌసింగ్ గృహ లక్ష్మీ పథకం ద్వారా ఇచ్చే ఆర్థిక సహాయం లో అధిక ప్రాధాన్యత ఇవ్వాలి, ఇండ్లు లేని మాలలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలి లోయర్ ట్యాంక్ బండ్లోని అంబేద్కర్ భవనము ను పునర్నిర్మాణం కోసం వెంటనే ప్రారంభించాలి. దళితులకు వార్షిక ఆదాయం 2 లక్షల నుండి 10 లక్షల వరకు పెంచాలని, ఐదు ఎకరాల భూమి కూడా ఉండడానికి అనుమతించాలి ఈ డబ్ల్యూ ఎస్ ఓ సి ఎకనామికల్ విక్కర్ సెక్షన్ వారికి వర్షాకాదాయం 8 లక్షల వరకు ఉన్నది మరియు ఐదు ఎకరాల భూమి కూడా ఉన్నది కావున దళితులకు వర్ష కాదాయం రెండు లక్షల నుండి 10 లక్షల వరకు పెంచాలి భాగ్యారి వృత్తి సుంకరి వృత్తి నీ రేడు వృత్తి అనేది మాల కులానికి సంబంధించినవి ఈ వృత్తులను మాలలకే కేటాయించి ఈ వృత్తుల వారికి లక్ష రూపాయలు అందివ్వాలి భాగ్యాధి వృత్తిదారులకు బొందల గడ్డలలో ప్రైవేటు వ్యక్తులు ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఇబ్బందులకు గురి చేస్తున్న ప్రైవేటు వ్యక్తులను గుర్తించి ప్రభుత్వము వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి, వృత్తిదారులకు ప్రభుత్వం న్యాయం చేయాలి ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ ను మరియు రెండు మెంబర్లను మాలల కేటాయించాలి. ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసులలో బాధితులకు బాకీ పడ్డ రూపాయలను 22.52 కోట్ల 52 లక్షల రూపాయలు నష్టపరిహారాన్ని వారి అకౌంట్లోకి జమ చేయాలి ఎస్సి కార్పొరేషన్ స్వయం ఉపాధి పథకం కింద అరవతా పొందిన లబ్ధిదారుల నిధులను ఆర్థిక శాఖలో దాదాపు 400 చెక్కులు పెండింగ్లో ఉన్నాయి, వాటిని వెంటనే లబ్ధిదారుల అకౌంట్లలో జమ చేయాలి. తెలంగాణలోని మాలలు అభివృద్ధి విషయంలో చాలా వెనకబడి ఉన్నారు అందుకోసము 32 రాష్ట్ర మాల మాల అనుబంధ కులాలు మరియు అంబేద్కర్ భావజాలంతో పనిచేస్తున్న సంఘాలు కలిసి జేఏసీగా ఏర్పడి అన్ని మండలాలు తిరుగుతూ మాలలను ఒక తాటిపైకి తెస్తూ హైదరాబాదులో ఒక లక్ష మంది తోటి భారీ ఎత్తున బహిరంగ సభ నిర్వహించి మాలల సత్తా ఏంటో చూపిస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో చెరుకు రామచందర్, బారికల వెంకటస్వామి, నాని, మదీప్, దొంత సత్యం, కుశంగుల రాజు, కుసంగి రాములు, రాసిమల్ల సుదర్శన్, బోడబోయిన శ్రీనివాసులు, జిల్లా అధ్యక్షుడు పెరమండ్ల యాదగిరి, జక్క స్వామి, రాపోలు పవన్ కుమార్, నాగటి జోసెఫ్, కూచుమల్ల చందు, మద్దెల అర్జున్, శేఖర్, బొజ్జం శ్రీను, కృష్ణస్వామి, కిరణ్ కుమార్, మారయ్య, జోసెఫ్, తదితరులు పాల్గొన్నారు.

# మనం ఫౌండేషన్ సేవలు అభినందనీయం





- ప్రధానోపాధ్యాయులు

భువనగిరి టౌన్, జూన్ 27(తీన్మార్ న్యూస్):

మనం ఫౌండేషన్ ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల (హనుమాన్ వాడ), మాసుకుంట (యూసఫ్ నగర్) పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు మంగళవారం నోట్ బుక్స్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హనుమాన్ వాడ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ "మనం ఫౌండేషన్" పిల్లల కోసం చేసే సేవా కార్యక్రమాలు అభినందనీయమన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోని పేద పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని "మనం ఫౌండేషన్" చేస్తున్న సేవలను ప్రభుత్వం గుర్తించాలని ఆయన కోరారు..మాసుకుంట ప్రధానోపాధ్యాయురాలు నిర్మల మాట్లాడు తూ ప్రభుత్వ పాఠశాలల్లోని పేద పిల్లలు మనం ఫౌండేషన్ లాంటి స్వచ్ఛంద సంస్థల సేవలను సద్వినియోగం చేసుకొని, ఉత్తమ పౌరులుగా ఎదగాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మనం ఫౌండేషన్ సభ్యులు అనిల్ కుమార్, రమేష్, కిరణ్ కుమార్, గణేష్, అశోక్, పవన్, విద్యార్థులు పాల్గొన్నారు.

# విజయవంతమైన రక్త దాన శిబిరం




- డిప్యూటీ రీజనల్ మేనేజర్ శివ శంకర్

భువనగిరి జిల్లా ప్రతినిధి, జూన్ 27(తీన్మార్ న్యూస్):

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట డిపోలో నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతమైందని నల్గొండ డిప్యూటీ రీజనల్ మేనేజర్ శివశంకర్ అన్నారు. మంగళవారం యాదగిరిగుట్ట డిపో యందు సుమారు 60మంది రక్త దాతలు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ రీజనల్ మేనేజర్ శివశంకర్ మాట్లాడుతూ ఆరోగ్యవంతులు ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చని తెలిపారు. ఒక రక్తదాత ఇచ్చిన రక్తం ముగ్గురి ప్రాణాలు కాపాడుతుందన్నారు. మెగా రక్తదాన శిబిరాన్ని డిపో మేనేజర్ బి.శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ శిబిరంలో డిపో అసిస్టెంట్ మేనేజర్, ఆర్టీసీ ఉద్యోగులు, పీహెచ్చీ డ్రైవర్లు, స్థానిక యువకులు, స్థానిక యూనియన్ బ్యాంక్ మేనేజర్ ఎం.నాగరాజు మరియు యూబిఐ బ్యాంక్ ఉద్యోగులు రక్తదానం చేశారు. రక్తదాన శిబిరంలో పాల్గొన్న రక్తదాతలకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యాదగిరిగుట్ట శాఖ వారు పండ్లు మరియు జ్యూస్ లను అందజేశారు. అభయ బ్లడ్ సెంటర్, హైదరాబాద్ వారు సర్టిఫికెట్ లను ప్రధానం చేసారు.







## నిష్పక్షపాతంగా ఋణాల దరఖాస్తుల వెరిఫికేషన్ జరగాలి

- తెలంగాణ వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లపు విఘ్నేశ్

ఇబ్రహీంపట్నం, జూన్ 27(తీన్మార్ న్యూస్):



ఇటీవల కుల వృత్తిదారుల ఆర్థిక పథకం దరఖాస్తు గడువు ముగిసిన తర్వాత రాష్ట్రంలో సుమారు 5.10 లక్ష దరఖాస్తు రావడం జరిగిందని వాటన్నింటిని వెరిఫికేషన్ చేయడానికి మండల మున్సిపల్ స్థాయిలో దరఖాస్తుల పరిశీలన కోసం అధికారులు సర్వే చేస్తామని తెలిపారు. కానీ అనేక జిల్లాలో వెరిఫికేషన్ జరిగే పద్ధతి గందరగోళంగా జరుగుతున్నట్లు మంగళవారం ఒక ప్రకటనలో తెలంగాణ వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లపు విఘ్నేశ్ అన్నారు. అదేవిధంగా అధికార పార్టీకి సంబంధించిన వారి దరఖాస్తులు మాత్రమే పరిశీలన చేస్తున్నట్టు ప్రచారం జరుగుతుంది. కావున ఎలాంటి పక్షపాతం లేకుండా కుల వృత్తుల ఆర్థిక పథకం దరఖాస్తులన్నిటిని పరిశీలించి వృత్తిదారులందరికీ ఆర్థిక సహకారం పథకం అందరికి అందించాలని తెలంగాణ వడ్డెర వృత్తిదారుల సంఘం డిమాండ్ చేస్తుంది. వడ్డెర వృత్తిదారులు సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా వెనుకబడి సమాజంలో గుర్తింపుకు నోచుకోలేదని అన్నారు. కావున ఇప్పటికైన ప్రభుత్వం వడ్డెర వృత్తిదారులు అనేకమంది లక్ష రూపాయల రుణం కోసం వెచ్చి చేస్తున్నారని అన్నారు. అవకాశం కోసం ఎదురుచూస్తున్న వడ్డెర వృత్తిదారులకు అవకాశం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. రుణాల ధరఖాస్తు చేసుకోవడానికి వడ్డెర వృత్తి దారులు ఆనులైను రాక ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఒక ప్రక్క రుణాల ప్రక్రియ నిరంతరం కోనస్తాగిమని చెప్పి మరో ప్రక్క ధరఖాస్తు చేసుకునే అవకాశం లేకుండా చేస్తున్నారని అన్నారు. కావున ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి వృత్తిదారులందరికీ అవకాశం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

## మేర బూత్ సబ్ సే మజబూత్‌లో యాచారం బిజెపి నేతలు

- ముఖ్య అతిధులుగా పాల్గొన్న బిజెపి ఎస్సి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొప్పు బాష



యాచారం, జూన్ 27(తీన్మార్ న్యూస్):

మేర బూత్-సబ్ సే మజబూత్ కార్యక్రమంలో బాగంగా యాచారం మండలం లో మండల అద్యక్షులు తాంద్ర రవీంధర్ ఆద్వర్యం లో ఏర్పాటు చేసిన కార్యక్రమము లో ముఖ్య అతిధులుగా బిజెపి ఎస్సి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొప్పు బాషా పాల్గొన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ మధ్యప్రదేశ్ బోపాల్ నుండీ దేశ వ్యాప్తంగా 10 లక్షల పోలింగ్ బూతుల కార్యకర్తలతో మంగళవారం సాంబాశించారు. ఈ యొక్క కార్యక్రమంలో యాచారం మండలం పార్టీ కార్యాలయంలో కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి మర్రిపల్లి అంజయ్య యాదవ్, బిజెపి మండల అధ్యక్షులు తాంద్ర రవీందర్, బిజెపి సీనియర్ నాయుకులు రాయకంటి విజయ్ కుమార్, ఉపాధ్యక్షులు పత్తి రాజు, ప్రధాన కార్యదర్శి నడికుడి కృష్ణ, పాండు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రామన్నపేట ఏరియా ఆసుపత్రిలో న్యూట్రిషన్ కిట్లను పంపిణీ

- పాల్గొన్న సూపరిండెంట్ డాక్టర్. వీరన్న



రామన్నపేట, జూన్ 27(తీన్మార్ న్యూస్):

యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట పట్టణ కేంద్రంలో ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో సూపరిండెంట్ డాక్టర్.వీరన్న చేతుల మీదుగా వివిధ గ్రామాల నుంచి విచ్చేసిన ఏడు నెలల గర్భిణీ స్త్రీలకు న్యూట్రిషన్ కిట్లను అందజేశారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, నర్సులు, సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపి సోలిపేట మృతికి కెసిఆర్ సంతాపం

హైదరాబాద్ :

మాజీ ఎంపీ సోలిపేట రామచంద్రారెడ్డి మరణం పట్ల ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు సంతాపాన్ని ప్రకటించారు. తొలితరం కమ్యూనిస్టు నేతగా, నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో పాల్గొన్న 'సోలిపేట' జీవితం ఆదర్శవంతమైనదని సీఎం తెలిపారు. ఆయన రాజకీయ జీవితంలో సర్పంచి స్థాయి నుంచి ఎమ్మెల్యేగా, ఎంపీగా ప్రజా జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగిన క్రమం రేపటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. సిద్దిపేట ప్రాంత వాసిగా, రాజకీయ. సామాజిక రంగాల్లో వారు ఆచరించిన కార్యాచరణ, ప్రజా జీవితంలో కొనసాగుతున్న తమ లాంటి ఎందరో నేతలకు ప్రేరణగా నిలిచారని అన్నారు.సోలిపేట రామచంద్రారెడ్డి మరణంతో తెలంగాణ మరో తొలి తరం ప్రజానేతను కోల్పోయిందన్నారు. వారి కుటుంబ సభ్యులకు సీఎం తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల మోత

- అడ్డగోలుగా ఫీజుల వసూలు
- ఫీజులు చూస్తే తల్లిదండ్రుల గుండెల్లో దడ
- లబోదిబోమంటున్న తల్లిదండ్రులు
- ప్రైవేట్ పాఠశాలల్లో.. ఫీజు దోపిడీని అరికట్టాలి
- అధికారుల చల్లని చూపు...ప్రైవేటు పాఠశాలలపై
- ఫీజుల దరువు...పేదలకు బతుకు బరువు
- చదువు తక్కువ...ఫీజులు ఎక్కువ
- నోటీసు బోర్డుల్లో పెట్టి మరీ అడ్డగోలుగా దందా
- ఇంటర్నేషనల్ స్కూల్ రకరకాల పేర్లతో తల్లిదండ్రులకు టోకరా
- పదో తరగతి చదవాలంటే రూ.లక్షన్నర పైగా వదిలించుకోవాల్సిందే
- అడ్డగోలుగా డబ్బు వసూలు చేస్తున్నా సౌకర్యాలు అంతంతే
- స్తోమతకు మించిన ఖర్చుతో తల్లిదండ్రులు అప్పులపాలు
- నియంత్రణను గాలికొదిలేసి చోద్యం చూస్తున్న ప్రభుత్వం
- ఫీజులపై సర్కారు నియంత్రణ ఉండాల్సిందేనంటున్న బీఎస్పీ
- అధిక ఫీజులు వసూలు చేస్తే చర్యలు శూన్యం
- ప్రైవేట్ విద్యాసంస్థల దందాతో జీవో కు తూట్లు
- అమలుకు నోచుకోని విద్యాహక్కు చట్టం
- పాఠశాలలోనే యూనిఫామ్‌లు పుస్తకాల విక్రయం
- ఉదాసీన వైఖరిలో విద్యాశాఖాధికారులు
- కార్పొరేట్ దోపిడీ అరికట్టలేమా ?
- విద్యా వ్యాపారాన్ని నివారించలేమా ?
- సామాన్యుడికి అందని ద్రాక్ష చదువు
- బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో తీవ్రంగా ఖండిస్తున్నాం
- ప్రైవేటు పాఠశాలలపై అధికారులు కన్నెత్తి చూడకపోవడం శోచనీయం
- నిబంధనలు అతిక్రమిస్తున్నా..అధికారులకుకేమీ పట్టనట్టుగా
- ప్రైవేట్ పాఠశాలల యజమాన్యాలు విద్యతో వ్యాపారం
- ఆత్మకూర్ ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులు అరికట్టాలి
- పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తాం - బిఎస్పి
- ఇంకేన్నేళ్లు ఈ అధిక ఫీజు దోపిడీ వనపర్తి కలెక్టర్ వెంటనే స్పందించాలి
- దేవరకద్ర బీఎస్పీ ఇన్చార్జి బసిరెడ్డి సంతోష్ రెడ్డి



దేవరకద్ర ప్రతినిధి, జూన్ 27(తీన్మార్ న్యూస్):

పేద, మధ్యతరగతి వారు తమలాగే తమ పిల్లలు కష్టపడొద్దు. చదువులకు ఎంత ఖర్చయినా ఫర్వాలేదు.వారిని మంచి చదువులు చదివించి...ఉన్నత స్థానాల్లో నిలపాలనుకుంటున్న తల్లిదండ్రుల ఆశలను కొన్ని ప్రైవేటు, కార్పొరేట్ స్థాయి బడులు దోచుకొని సొమ్ము చేసుకుంటున్నాయి. ఎంతో కష్టపడి సంపాదించిన సంపాదన అంతా పిల్లలు చదువుకే ఖర్చు అవుతుండడంతో పేద,మధ్య తరగతి వారు ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థల్లో చదివించాలంటే భయపడే పరిస్థితులు ఉన్నాయని దేవరకద్ర బీఎస్పీ ఇన్చార్జి బసిరెడ్డి సంతోష్ రెడ్డి ప్రైవేటు పాఠశాలలపై ఆరోపణలు చేశారు. ఈ మేరకు వనపర్తి జిల్లా కొత్తకోట మండలం కేంద్రంలోని బీఎస్పీ ఆధ్వర్యంలో పార్టీ ఆఫీస్ లో విలేకరుల సమావేశంలో ఆత్మకూర్,కొత్తకోట వివిధ మండలాలలో ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజు దోపిడీని అరికట్టాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ను కోరారు. ఈ సందర్భంగా బసిరెడ్డి సంతోష్ రెడ్డి మాట్లాడుతూ వనపర్తి జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజులను వసూలు చేస్తూ పేద విద్యార్థులను దోపిడీకి గురి చేస్తున్నారని తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రైవేట్ పాఠశాలల యజమాన్యాలు విద్యతో వ్యాపారం చేస్తూ, పుస్తకాలు, బ్యాగులు, డ్రస్సులు ఏజెన్సీల పేరుతో కోట్ల రూపాయలు దోపిడీ చేస్తున్నారన్నారు. విద్య హక్కు చట్టం ప్రకారం ప్రైవేట్ విద్యాసంస్థల్లో బలహీన వర్గాల పేద విద్యార్థులకు 30 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయడం లేదన్నారు. దీంతో ప్రైవేట్ యాజమాన్యాలు వేలకు వేలు ఫీజులు వసూలు చేసి పేదవారిని నడ్డి విరుస్తున్నారని చెప్పారు. కొత్తకొత్త పేర్లతో తల్లిదండ్రులను మభ్యపెట్టి అధిక వసూలు వసూలు చేస్తున్నట్టు వాపోయారు. వనపర్తి జిల్లా వ్యాప్తంగా ప్రైవేటు పాఠశాలల్లో అధిక ఫీజులను తక్షణమే అరికట్టాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రైవేటు విద్యాసంస్థలు అధిక ఫీజులు వసూలు చేసి పేదలను పీడీస్తున్నారని ఆరోపించారు. ఓ వైపు కార్పొరేట్‌ను కట్టడి చేస్తూ ప్రభుత్వ పాఠశాలను బలోపితం చేస్తామని చెబుతున్న ప్రభుత్వం ప్రవేటు పాఠశాలల్లో అధిక ఫీజులు, పేరుతో దోపిడీ చేస్తుంటే ప్రభుత్వం ఏందుకు మోనంగా ఉందని ప్రశ్నించారు. పిల్లలను ఉన్నత స్థానాల్లో చూడాలనుకోవడం మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి తల్లిదండ్రుల ఆశ.ఒక కూలి బిడ్డ సైతం తన పిల్లల బంగారు భవిష్యత్ కోసం కార్పొరేట్ స్కూల్‌లో చేరుస్తున్నాడు. ఒక విద్యార్థి ఎల్‌కేజీ మొదలు పదో తరగతి పూర్తి చేయాలంటే నేటి రోజుల్లో తక్కువలో తక్కువ రూ.10 లక్షలకు పైగా అవుతుందని అన్నారు. ఏళ్ల తరబడి రెక్కలు ముక్కలు చేసి సంపాదించిన ఇంత డబ్బును వారు తృణప్రాయంగా ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలకు తల్లిదండ్రులు ధారపోస్తున్నారని కోరారు. మరికొందరు అప్పులు చేసి చదివిస్తున్నారు. ఇంతా చేస్తే ప్రచారార్భాటం, శిక్షణ లేని ఉపాధ్యాయుల వల్ల విద్యార్థులు అనుకున్న రీతిలో రాణించలేక చతికిలపడుతున్నారు. దీంతో తల్లిదండ్రుల్లో కొందరు అప్పులపాలై ఆస్తులమ్ముకుంటుండగా, మరికొందరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. వివిధ మండలంలో పలు పాఠశాలలు అధిక ఫీజులు వసులుకు పాల్పడుతున్నాయని, అలాంటి పాఠశాలలపై విద్యార్థుల తల్లిదండ్రుల తరపున నిరంతరం పోరాటం చేస్తామని తెలిపారు. సామాన్యుడికి ఉన్నత విద్య అందని ద్రాక్షగానే మిగులుతోంది. మధ్య తరగతి తల్లిదండ్రులు తమ పిల్లలకు ఉన్నత విద్యను అందించాలనుకునే ఆశయం ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల వ్యాపార ధోరణితో నీరుగారుతోందని హెచ్చరించారు. విద్య వ్యాపారంగా మారడంతో ప్రైవేటు పాఠశాలలు ఇష్టారీతిన ఫీజు లను వసూళ్లు చేస్తూ తల్లిదండ్రులు పిల్లలను ప్రైవేటు స్కూల్‌లో చదివించాలనే ఆకాంక్షను అనుకూలంగా మార్చుకుంటున్నారని అన్నారు.'నవ్విపోదురుగాక మాకేటి సిగ్గు' అన్నట్లుగా జిల్లాలోని కొన్ని పేరొందిన స్కూళ్ల యాజమాన్యాలు ఇష్టారీతిన వ్యవహరిస్తున్నాయి. నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ వంటి ప్రైమరీ చదువులకే బీటెక్ తరహాలో లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్నాయి. దీంతో నిరుపేద తల్లిదండ్రులు కార్పొరేట్ చదువులకు దూరంగా ఉండాల్సిన పరిస్థితి నెలకొందని ఆరోపణలు చేశారు. ఇస్టానుసారంగా ఫీజులు పెంచుతున్న ప్రైవేటు పాఠశాలలపై విద్యాశాఖ అధికారులు చల్లని చూపు చూస్తూ ఆశీర్వదిస్తున్నారు. సర్కారు నిబంధనలను లెక్క చేయకుండా, ఇష్టారాజ్యంగా నడుస్తున్న పాఠశాలలపై అధికారులు కన్నెత్తి కూడా చూడకపోవడం శోచనీయం. ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు యథేచ్ఛగా ఫీజుల దందా కొనసాగుతున్నా...అధికారులు చూసీ చూడనట్టు వ్యవహరిస్తున్నారు. నిబంధనలు అతిక్రమిస్తున్నా...తమకేమీ పట్టనట్టుగా ఉంటున్నారు. అనుమతులు లేని పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్తున్న అధికారులు ఒక్క పాఠశాలపై కూడ చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు అని ఆరోపించారు. విద్యా హక్కు చట్టాన్ని తుంగలో తొక్కి నిబంధనలు పాటించడం లేదు. ఇంత జరుగుతున్నా విద్యాశాఖ ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తుండడం ఆందోళన కలిగించే విషయంమని అన్నారు. ఇప్పటికైనా విద్యాశాఖాధికారులు స్పందించి ఇష్టానుసారంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు.




## రామన్నపేట పట్టణంలో మెడికల్ కళాశాల ఏర్పాటు చేయాలి



భువనగిరి జిల్లా ప్రతినిధి, జూన్ 27(తీన్మార్ న్యూస్):

జిల్లాకి కేటాయించిన మెడికల్ కళాశాలను రామన్నపేట పట్టణంలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఆర్ట్స్ కళాశాల ముందు ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులుగా రామన్నపేట మండల చుట్టుపక్కల మండల ప్రజలుగా నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక దశాబ్దాలుగా విస్తృతమైన సేవలు అందిస్తూ ఉంది. రోజురోజుకి వైద్య అవసరం కోసం ఇక్కడికి చుట్టుపక్కల మండల గ్రామాల ప్రజలు వందలాదిగా వస్తూ నిత్యం రద్దీగా ఉంటుంది. ప్రజల అవసరాల రీత్యా,ప్రభుత్వం గ్రామీణ స్థాయికి కార్పోరేట్ స్థాయి ఉచిత వైద్యం అందించే లక్ష్యం కి చేరువగా అన్ని విధాలుగా రామన్నపేట అనుకూలమైన ప్రాంతం కావున రామన్నపేట పట్టణంలో మెడికల్ కళాశాల ఏర్పాటు చేసి దిన దిన అభివృద్ధి కోల్పోతున్న రామన్నపేట ను అభివృద్ధిలో భాగస్వామ్యం చేయాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో రామన్నపేట %ు% వలిగొండ మండల గ్రామీణ ప్రాంతానికి చెందిన ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు గోలి హరికృష్ణ, నకిరేకంటి నాగరాజు, రావణ్, నరేందర్, నవీన్, రాధాకృష్ణ గోపాల్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుల ఉద్యమాలకు సారథి హెలెన్ కెల్లర్

- విహెచ్పిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు ధరణికోట నర్సింహ
- సామాజిక ఉద్యమ నాయకులు కొడారి వెంకటేష్



భువనగిరి జిల్లా ప్రతినిధి, జూన్ 27(తీన్మార్ న్యూస్):

అంధులకు, చెవిటి వారికి వారథిగా, వికలాంగుల ఉద్యమాలకు సారథి గా విశిష్ట సేవలందించిన హెలెన్ కెల్లర్ వికలాంగుల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోతారని వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర కమిటీ సభ్యులు ధరణికోట నర్సింహ అన్నారు. మంగళవారం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద హెలెన్ కెల్లర్ 143 వ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెలెన్ కెల్లర్ వికలాంగుల సంక్షేమం కోసం 1951లో "ఫౌండేషన్ ఫర్ ది బ్లైండ్" ను స్థాపించి ప్రపంచ వ్యాప్తంగా ఉన్న వికలాంగుల సంక్షేమం కోసం కృషి చేసారని ఆయన అన్నారు. అనంతరం సామాజిక ఉద్యమ నాయకులు కొడారి వెంకటేష్ మాట్లాడుతూ హెలెన్ కెల్లర్ 1880 జూన్ 27న అమెరికా లో జన్మించారని ఆయన అన్నారు. తన బాల్యంలో ప్రమాదవశాత్తు తన కంటి చూపును, వినికిడి శక్తిని కోల్పోయారని ఆయన అన్నారు. అయినా ఆమె అధైర్య పడకుండా ప్రముఖ శాస్త్రవేత్త అలెగ్జాండర్ గ్రహంబెల్ స్థాపించిన "ఫెర్కిన్స్ స్కూల్ ఫర్ ది బ్లైండ్" పాఠశాలలో చేరి స్పర్శ ద్వారా, మనిషి సైగలు ద్వారా, వ్రేళ్ళ ద్వారా చదువుకొని మాస్టర్ డిగ్రీ పొందిన మొట్టమొదటి అంధ, చెవిటి మహిళగా ఆమె ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందారని ఆయన అన్నారు. ఆమె కేవలం చదువుకోవడమే కాకుండా , కార్మికుల కోసం సుమారు 12 పుస్తకాలను రచించారని, తన స్వీయ చరిత్ర కూడా రచించిన గొప్ప సాహితీమూర్తి అని ఆయన తెలిపారు. 1955 లో హెలెన్ కెల్లర్ స్వయంగా ఒక డాక్యుమెంటరీలో నటించి, ప్రతిష్టాత్మకమైన" ఆస్కార్ అవార్డు" పొందారని ఆయన తెలిపారు. అనేక దేశాల్లో ప్రతిష్టాత్మకమైన అవార్డులు, డాక్టరేట్లు పొందారని ఆయన తెలిపారు. అంధుల కోసం, చెవిటి వారి కోసం, ముఖ్యంగా వికలాంగుల సంక్షేమం కోసం తన జీవితాంతం కృషిచేసిన గొప్ప మహనీయులు హెలెన్ కెల్లర్ తన 80వ ఏట మననుండి భౌతికంగా దూరమైనా ఆమె సేవలు చిరస్మరణీయమని ఆయన అన్నారు. ఈ జయంతి కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు షబ్బీర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జాగిల్లపురం అయిలయ్య, మహిళా నాయకురాలు ఇంజ పద్మ, వెంకట రమణ, నాయకులు లక్ష్మణ్ నాయక్ టీ. రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పాల సంఘం చైర్మన్‌గా మారబోయిన రాజు

తుర్కపల్లి, జూన్ 27(తీన్మార్ న్యూస్):

మండలంలోని వాసాలమర్రి గ్రామంలో ఎన్నికల అధికారి బి.భిక్షపతి సమక్షంలో పాల సొసైటీ సంఘం ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో మారబోయిన రాజు చైర్మన్ గా ఎన్నికయ్యారు. తనపై నమ్మకం ఉంచి సొసైటీ చైర్మన్ గా ఎన్నుకుంన్నందుకు అందరికి ధన్యవాదాలు తెలిపి సొసైటీ అభివృద్ధి కోసం పాటుపడుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నూతన డైరెక్టర్ లు, పలుగుల దేవేందర్, పోగుల శ్రీనివాస్, పలుగుల సత్యం, భూపాల్, కిష్టయ్య, మల్లేశం, మంగయ్యగారి పెంటయ్య, గ్యార నర్సింహులు, గోనె శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడుగా చిక్క వెంకటేశ్వర్లు

భువనగిరి జిల్లా ప్రతినిధి, జూన్ 27(తీన్మార్ న్యూస్):

భువనగిరి పట్టణ కేంద్రంలో స్థానిక ఎస్ఎన్ఎస్ ఫంక్షన్ హాల్ లో పద్మశాలి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షున్నిగా చిక్క వెంకటేశ్వర్లు ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మరియు పద్మశాలి యువజన విభాగం అధ్యక్షునిగా మిరియాల శ్రీనివాస్ ని ఎఎన్నికైనారు. సుమారు 17 మండలాలు మరియు ఆరు మున్సిపాలిటీలు నుండి అధ్యక్ష కార్యదర్శులు పాల్గొని 72 మంది కార్యవర్గాన్ని పద్మశాలి కుల పెద్దలు మరియు ప్రజా ప్రతినిధులు కుల బాంధవుల మధ్య ఎన్నిక నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వళ్లందాస్ ఆదినారాయణ అధ్యక్షత వహించగా ఎన్నిక కమిటీ సభ్యులుగా న్యాయవాది బొద్దుల నగేష్ కుమార్, పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆడెపు శ్రీశైలం, గాడిపల్లి శ్రవణ్ కుమార్, గుండు ప్రసాద్, పోచం సోమయ్య, చింతగింది శ్రీధర్, బడుగు సత్యనారాయణ, పున్న వెంకటేశం జంగయ్య, పురుషోత్తం, కందగట్ల బిక్షపతి, శ్రీరామ్ సత్తయ్య, పద్మశాలి వివిధ మండల కులస్తులు 500 మంది పాల్గొని కార్యక్రమం విజయవంతం చేసారు.



## రఘునాథపురం గ్రామాన్ని మండలంలో ఏర్పాటు చేయాలి



**- 322 రోజుకు చేరుకున్న రిలే దీక్షలు**

రాజపేట, జూన్ 27(తీన్మార్ న్యూస్):

మండలం లోని రఘునాథపురం గ్రామాన్ని మండలంగా పరిపాలన సౌలభ్యం మేరకు ఏర్పాటుచేసి గెజిట్ ను విడుదలచేయలని డిమాండ్ చేశారు. మంగళవారం రోజున గ్రామస్తులు చేపట్టిన దీక్ష 321 వ రోజు చేరుకుంది. చుట్టు ఉన్న గ్రామప్రజల, మహిళలు యువకులు పెద్దలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఎంపీటీసీ బుడిగే రేణుక పెంటయ్య గౌడ్, చల్లురి చిన్నపోచయ్య, కొన్నే పోచయ్య, బండరీ రాజు, కలకుట్ల కొమురయ్య, బిజ్జల వెంకటిలింగం, కటకం నగేష్, కటకం శివ, బొమ్మ నరేశ్, కటకం ప్రశాంత్, కటకం గణేష్, తుంగ యాదగిరి, గొర్రె%శీ%కల శంకరయ్య, గణపురం నర్సింహులు, బల్ల బాల, లెల్లెపటి పాపిరెడ్డి, యం.డి.హుషేన్, లెల్లపాటి నర్సిరెడ్డి, తాటి ప్రభాకర్, పాము సత్తయ్య, ఆడెపు శ్రీశేలం, కొనసాగుతున్న రిలే నిరాహారదీక్షలు మండల ఏర్పాటే లక్ష్యంగా దీక్షలలో పాల్గోన్న అన్ని గ్రామాల (జె.ఎ.సి) అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.

# మహిళలకు రక్షణ కల్పించడంలో కేసీఆర్ ప్రభుత్వం విఫలం




- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు సునీతా రావు

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి, జూన్ 27(తీన్మార్ న్యూస్):**

రాష్ట్రంలో మహిళలకు రక్షణ కల్పించడంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం విఫలమైందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు సునీతా రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశానికి జిల్లా మహిళా అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు అధ్యక్ష వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ స్ఫూర్తిగా రాజీవ్ గాంధీ ఆన్లైన్ క్విజ్ పోటీలను జూలై రెండో తారీఖున నిర్వహిస్తున్నామని, దీనిలో 60 నిమిషాలకు 60 ప్రశ్నలు ఉంటాయని 35 ఏళ్లలోపు యువతీ, యువకులు ఈ క్విజ్ లో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. త్యాగాల పునాదులపై ఏర్పడిన బిఆర్ఎస్ ప్రభుత్వం నిధులు నీళ్లు నియామకాలు, నిరుద్యోగ భృతి ని,రైతులకు ఏక కాలంలో రుణ మాఫీ ని అమలుచేయడం లో వైఫల్యం చెందిందని విమర్శించారు. ప్రభుత్వం రెండు పర్యాయాలు గెలిచి తొమ్మిది ఏళ్ల పాలనలో బంగారు తెలంగాణ సాధిస్తామని ప్రగల్బాలు తప్పా ఆచరణలో శూన్యమని, మహిళా ఓటు బ్యాంకు 51శాతం ఉందని మహిళా సంక్షేమాన్ని మహిళా సమస్యలను పరిష్కరించడంలో పాలకులు విఫలమయ్యారని, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో భారాస ప్రభుత్వం దొందు దొందే అని, గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగాయని, జీఎస్టీ వ్యాట్, వంటి పన్నులను మోపుతూ వాటిని అరికట్టడంలో కేంద్రం విఫలమైందని ధ్వజమెత్తారు. ధరణి పోర్టల్ లో ఉన్న అడ్డంకులు, పోడు భూముల సమస్యలపై తమ పార్టీ పోరాటం చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో అధికార పార్టీ మంత్రులు మాట్లాడే భాష చాలా అసభ్యంగా ఉందని అలా మాట్లాడటం సముచితం కాదని దుయ్యబట్టారు. వచ్చేఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా విభాగం వైస్ ప్రెసిడెంట్ దుర్గారాణి, మహిళా కోఆర్డినేటర్ నీలం పద్మ, నియోజకవర్గం, మండలం, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## దేవాదుల దుమ్ముగూడెం ప్రాజెక్ట్ పెద్దదా......కల్పితంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు పెద్దదా

- బహిరంగ చర్చకు సిద్ధమా
- పోత్నక్ డిమాండ్



**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జూన్ 27(తీన్మార్ న్యూస్):**

జిల్లాలోని, గజ్వేల్ నియోజకవర్గం మంగళవారం రోజున కొండపాక మండలం సంబంధించిన మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు తూముకుంట నర్సారెడ్డి పాల్గొని మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గంలో ప్రతిష్టాపకమైన ముఖ్యమంత్రి నియోజకవర్గం కాబట్టి కాంగ్రెస్ కార్యకర్తలను కష్టాలను ఓర్చుకొని ఈ 120 రోజులు ఒక్క యజ్ఞం లాగా దేశంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం బలోపేతం చేయడం కోసం రాహుల్ గాంధీ ప్రధానిగా చేయడం కోసం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకురావడం కోసం గ్రామాలలో కార్యకర్తలు ప్రజలను చైతన్యవంతం చేసి టిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను ఈ ప్రాంతంలో దేవాదుల దుమ్ముగూడెం చల్లవాగు సరస్వతి వాగు ఉండంగా కాళేశ్వరం అనేది ప్రాజెక్టు కాదు దీనిపై సవాళ్లు చేస్తున్నాము. టిఆర్ఎస్ పార్టీకి కాళేశ్వరం ప్రాజెక్టు పెద్దదా..! లేదా దేవాదుల ప్రాజెక్టు పెద్దదా చర్చకు సిద్ధమా?? కాళేశ్వరం పేరు మీద లక్షల కోట్ల రూపాయలు టిఆర్ఎస్ పార్టీ ముఖ్యమంత్రి కుటుంబం డబ్బులు దండుకొని తెలంగాణ రాష్ట్రాన్ని అప్పులుగా మార్చి ఎన్నికలు రాగానే డబ్బులు ఉన్నవాళ్లే ఎన్నికలలో పోటీ చేయాలి అనే నూతన సంస్కృతి తీసుకొచ్చిన ఘనత కేసిఆర్ కుటుంబానికి దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు లింగారావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒంటేరు నరేందర్ రెడ్డి, పిసిసి సభ్యులు నాయిని యాదగిరి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకాంక్ష రెడ్డి, మండల పార్టీ నాయకులు, సర్పంచులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు ఇండ్ల స్థలాలు కేటాయించాలి

- జూలకంటి



**దామరచర్ల, జూన్ 27(తీన్మార్ న్యూస్):**

దామరచర్ల మండల కేంద్రంలో మండలంలోని ప్రజలకు ఇళ్ల స్థలాలు, ఇల్లులు ఇవ్వాలని అదేవిధంగా ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై దామరచర్ల తహసిల్దార్ కార్యాలయంలో ధర్నా కార్యక్రమాన్ని మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగన్న, రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, సిపిఎం పార్టీ మరియు ఇతర ప్రజాసంఘాల నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రంగన్న మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన నాటి నుండి ఇప్పటివరకు మిర్యాలగూడ నియోజకవర్గంలో ఒక్కరికి కూడా డబల్ బెడ్ రూమ్ ఇండ్లు గాని, ఇళ్ల స్థలాలు గాని, పంపిణీ చేయలేదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి మిర్యాలగూడ నియోజకవర్గంలోని అర్హులైన పేదలందరికీ ఇండ్లు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు, కార్యకర్తలు మరియు పేద ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జడ్జి ఆకస్మిక తనిఖీతో బయటపడ్డ గురుకులం డొల్లతనం

- చర్యలు తీసుకుంటేనే లక్ష్యాలు నెరవేరుతాయి





**రాజాపేట, జూన్ 27(తీన్మార్ న్యూస్):**

రాజాపేట మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల పాఠశాల ను ఆలేరు జూనియర్ సివిల్ కోర్టు జడ్జ్ రాజపేట మండలం లీగల్ సెల్ అథారిటీ చైర్మన్ సూర సుమలత ఆకస్మిక తనిఖీతో గొల్లతనం బయటపడింది అడుగడుగునా నిబంధనలకు విరుద్ధంగా విద్యాసంస్థలు హాస్టల్ కొనసాగుతున్నట్లు స్పష్టమైంది ప్రభుత్వ ఉద్దేశం రాజపేట గురుకులంలో నెరవేరడం లేదనే విషయం జడ్జి తనిఖీలు కనిపించింది. ఉపాధ్యాయులు ఎక్కువ శాతం స్థానికంగా ఉండకపోవడం విధులు సరిగా నిర్వర్తించకపోవడం, పిల్లలకు సరైన విద్యా బోధన జరగకపోవడం, మెను ప్రకారం భోజన ఏర్పాటు హాస్టల్ పూర్తిగా అపరిశుభ్ర వాతావరణం అధ్వాన్న స్థితి ఉండడం, ఇలా పూర్తిస్థాయిలో గురుకులం దుర్భరంగా ఉన్నట్లు బయటపడింది గురుకుల పాఠశాల కళాశాలలో ఎస్ ఎస్సి ఇంటర్ పరీక్షా సెంటర్ కొనసాగుతుండడంతో విద్యాబోధన లేకున్నప్పటికీ ఉత్తీర్ణత శాతం ఎక్కువగా రావడం జరుగుతుంది. రాజపేట గురుకుల విద్యాలయ సంస్థ సవ్యంగా కొనసాగేందుకు ఉన్నతాధికారులు వెంటనే చర్యలు చేపట్టి లోటుపాట్లను సరిదిద్ది సమస్యలు పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.

## పండరినాథ్‌కు పట్టువస్త్రాలు సమర్పించిన కెసిఆర్

**పండరీపూర్ :**

మహారాష్ట్ర పర్యటనలో ఉన్న సీఎం కేసీఆర్ శ్రీవిఠల్ రుక్మిణీ ఆలయ సందర్శన సందర్భంగా శ్రీవిఠలేశ్వర స్వామికి, రుక్మిణీ అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఆ తర్వాత అమ్మవారి పాదాలను పసుపు కుంకుమలతో అలంకరించి మొక్కుకున్నారు. ఆలయ అర్చకులు సీఎం కేసీఆర్ మెడలో తులసి మాల వేసి వేదమంత్రాలతో ఆశీర్వాదం అందజేశారు. అంతకుముందు కేసీఆర్ ఆలయానికి చేరుకోగానే ప్రధాన ద్వారం దగ్గర ఆయనకు పుష్పగుచ్ఛాన్ని ఇచ్చి ఘన స్వాగతం పలికారు. ఆ తర్వాత కాషాయ వస్త్రం కప్పి సత్కరించారు. అనంతరం శ్రీవిఠలేశ్వర స్వామి, రుక్మిణీ అమ్మవార్లతో కూడిన ప్రతిమను, అదేవిధంగా రుక్మిణీ అమ్మవారి చిత్రపటాన్ని సీఎం కేసీఆర్‌కు బహూకరించారు. ఆ తర్వాత సీఎం అక్కడి నుంచి సర్కోలీ గ్రామానికి బయలుదేరారు.



# కవిత గెలవాలంటే బిఆర్ఎస్‌కు ఓటేయండి










- దేశ ప్రజలు గెలవాలంటే బిజెపికి ఓటేయాలి
- ఒకేదేశంలో రెండు చట్టాలు ఎలా కుదురుతాయి
- భోపాల్ వేదికగా జరిగిన కార్యక్రమంలో ప్రధాని మోడీ కామెంట్స్

**భోపాల్:** కేంద్రంలోని అధికార బీజేపీ, తెలంగాణలో అధికార పార్టీ బీఆర్ఎస్ మధ్య రాజీ కుదిరిందని, ఈ రెండు పార్టీలది ఫెవికాల్ బంధమని, ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో ఎమ్మెల్సీ కవిత అరెస్ట్ అవ్వకపోవడమే ఇందుకు నిదర్శనమంటూ విస్తృతంగా ప్రచారం జరుగుతున్న వేళ ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. బీఆర్ఎస్ టార్గెట్‌గా ప్రధాని నరేంద్ర మోదీ ఘాటైన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ బిడ్డ గెలవాలంటే బీఆర్ఎస్‌కు ఓటు వేయండి అంటూ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దేశ ప్రజలు గెలవాలంటే బీజేపీకి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. మధ్యప్రదేశ్‌లోని భోపాల్ వేదికగా జరిగిన కార్యక్రమంలో ప్రధాని మోదీ ఈ మేరకు హాట్ కామెంట్స్ చేశారు. సాధారణంగా ప్రధాని మోదీ పేరు ఎత్తకుండా పరోక్షంగా విమర్శిస్తుంటారు. కానీ ఈసారి మాత్రం ఏకంగా సీఎం కేసీఆర్, ఎంఎల్సీ కవిత పేర్లు ప్రస్తావించి మరీ ఎటాక్ చేశారు. మొత్తంగా తెలంగాణలో కేసీఆర్ సర్కారును గద్దె దించాలని అర్థం వచ్చేలా స్పష్టమైన వైఖరిని కనపరచడం రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది. మొదటిసారి కేసీఆర్‌పై మోదీ ప్రత్యక్షంగా విమర్శలు గుప్పించారని చర్చించుకుంటున్నారు. కాగా మధ్యప్రదేశ్ అసెంబ్లీకి త్వరలోనే ఎన్నికలు జరగనున్నాయి. ఈ మేరకు అన్ని రాజకీయ పార్టీలు ప్రచార కార్యక్రమాలను మొదలుపెట్టారు. ఇందులో భాగంగా బీజేపీ పలు కార్యక్రమాలను నిర్వహించింది. మంగళవారం నిర్వహించిన పలు ఈవెంట్స్‌లో ప్రధాని మోదీ సహా పలువురు కీలక నేతలు పాల్గొన్నారు. ఇదే సందర్భంలో ఉమ్మడి పౌరస్మృతిపైనా మాట్లాడారు. కుటుంబంలో ఒకరికి ఓ రూల్... ఇంకొకరికి ఇంకో రూల్ ఉండదు కదా. ఇంట్లో ఉండే అందరికీ ఎలా అయితే ఒక రకమైన రూల్స్ ఉంటాయో దేశం మొత్తం కూడా అలానే ఒకే రూల్ ఉండాలనేది ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు. బూత్ కార్యకర్తల సమావేశంలో ప్రధాని నరేంద్ర మోదీ యూనిఫాం సివిల్ కోడ్ అంశాన్ని మరో సారి లేవనెత్తారు. ప్రధాని మోదీ అమెరికా పర్యటనను ముగించుకుని వచ్చిన తర్వాత ఆయన పాల్గొన్న తొలి బహిరంగ సభలోనే బీజేపీ కోర్ సిద్ధాంతాల్లో ఒకటైన ఆచరణలో తీసుకురావాలనే ఉన్న ఆకాంక్ష ఉన్న యూనిఫాల్ సివిల్ కోడ్ ఉమ్మడి పౌరస్మృతి గురించి మోదీ మాట్లాడారు. యూనిఫామ్ సివిల్ కోడ్‌ని వ్యతిరేకించేవారిపై ధ్వజమెత్తారు. ఒక దేశంలో రెండు చట్టాలు ఎలా నడుస్తాయని ఆయన ప్రశ్నించారు. 'ట్రిపుల్ తలాక్ ఇస్లాం నుండి విడదీయరానిది. అయితే, ఈజిప్ట్, ఇండోనేషియా, ఖతార్, జోర్డాన్, సిరియా, బంగ్లాదేశ్, పాకిస్తాన్ వంటి ముస్లిం మెజారిటీ దేశాలలో దీనిని ఎందుకు పాటించడం లేదు అని ప్రశ్నించారు. బిజెపి ఎన్నికల మేనిఫెస్టోలో భాగమైన యుసిసి గురించి ప్రస్తావిస్తూ.. ఒక కుటుంబంలోని వేర్వేరు సభ్యులకు వేర్వేరు నిబంధనలు ఉండడం సరికాదు. ఒక దేశం రెండు చట్టాలపై నడవదు' అని ఆయన అన్నారు.. ఈ సందర్భంగా ఆయన 90 శాతం ముస్లింలు ఉన్న ఈజిప్టు 80 నుంచి 90 ఏళ్ల క్రితమే ట్రిపుల్ తలాక్‌ను రద్దు చేసిందని గుర్తు చేశారు. అలాగే 'త్రిపుల్ తలాక్ కోసం వాదించేవారు.. కేవలం ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే వాదిస్తారు. వారి వాదనల వల్ల ముస్లిం కుమార్తెలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని మోడీ అన్నారు. కాగా, ఈ వర్చువల్ సమావేశంలో ముస్లిం మహిళలనుద్దేశించి ప్రధాని ప్రసంగిస్తూ.. 'ట్రిపుల్ తలాక్ కేవలం మహిళలకు సంబంధించింది కాదు. మొత్తం కుటుంబాలను కూడా నాశనం చేస్తుంది. ట్రిపుల్ తలాక్ చెప్పి ముస్లిం మహిళను తిరిగి వారి పుట్టింటికి పంపించడంతో.. ఆమె తల్లిదండ్రులు, సోదరులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. తలాక్‌ని సమర్థించేవారంతా.. ముస్లిం కుమార్తెలను అణచివేయడానికే ట్రిపుల్ తలాక్ ఉచ్చును వారి మెడకు వేలాడదీయాలనుకుంటున్నారు. అయితే స్వార్ధరాజకీయాలకు భిన్నంగా ముస్లిం సోదరీమణులు, కుమార్తెలు బిజెపికి, మోడీకి అండగా నిలుస్తున్నారు. కేవలం తమ ప్రయోజనాల కోసమే కొంతమందిని రెచ్చగొడుతున్నారు. ఏ రాజకీయ పార్టీలు తమ స్వలాభం కోసం వారిని రెచ్చగొట్టి నాశనం చేస్తున్నాయో భారతీయ ముస్లింలు అర్థం చేసుకోవాలి. మన రాజ్యాంగం కూడా పౌరులందరికీ సమాన హక్కుల గురించి చెబుతుంది. యుసిసిని అమలు చేయాలని సుప్రీం ధర్మాసనం కూడా కోరిందని ఆయన అన్నారు.

## షాద్ నగర్ నుంచి మహేశ్వరం వరకు ఆర్టీసి బస్సు సౌకర్యం కల్పించాలి

- గతంలో నడిపిన ఆర్టీసి బస్సు సర్వీస్ కొనసాగించాలి
- షాద్ నగర్ ఆర్టీసి డిపో మేనేజర్‌కు వినతి



మహేశ్వరం, జూన్ 27(తీన్మార్ న్యూస్):

షాద్ నగర్ నుంచి మహేశ్వరం వరకు ఆర్టీసి బస్సు సౌకర్యం కల్పించాలని మహేశ్వరం ఎంపిటిసి సుదర్శన్ యాదవ్, బిజెపి మండల అధికార ప్రతినిధి ఆలంపల్లి మల్లేష్, బిజెపి నాయకుడు రవీందర్ రెడ్డి లు కోరారు.మంగళవారం షాద్ నగర్ ఆర్టీసి డిపో మేనేజర్ ను కలిసి వారు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కరోనా మహమ్మారి రాకముందు ప్రతి రోజూ ఒక షాద్ నగర్ డిపో కు చెందిన బస్సు సర్వీస్ 3,4 ట్రిప్పులు నడిచేదన్నారు. కరోనా తర్వాత షాద్ నగర్ టూ మహేశ్వరం బస్సు రాకపోవడం తో ఉద్యోగులు,వ్యాపారస్తులు, విద్యార్థులకు ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని షాద్ నగర్ డిపో మేనేజర్ కు వివరించారు. ఈ ఇబ్బందులను చూడలేక మహేశ్వరం డిపో నుంచి షాద్ నగర్ కు బస్సు సర్వీస్ ను నడిపిస్తుండగా షాద్ నగర్ డిపో అధికారులు ఒపుకొకపోవడం వల్ల ప్రయాణికులకు ఇక్కట్లు శాపంగా మారాయన్నారు. ఈ విషయం పై షాద్ నగర్ డిపో మేనేజర్ స్పందిస్తూ రెండు, మూడు రోజులలో పై అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు.

## మహేశ్వరం పట్టణ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడుగా కటికల శ్రీనివాస్ ముదిరాజ్





మహేశ్వరం, జూన్ 27(తీన్మార్ న్యూస్):

మహేశ్వరం పట్టణ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడుగా కటికల శ్రీనివాస్ ముదిరాజ్ ను సంఘ పెద్దల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళవారం మహేశ్వరం పట్టణంలోని మహం కాళి దేవాలయం ఆవరణలో ముదిరాజుల మహాసభ రాష్ట్ర ప్రచార కార్యదర్శి కర్రోళ్ల చంద్రయ్య సమక్షంలో ముదిరాజ్ ల సమావేశం జరిగింది. ఈ సమావేశం అనంతరం మహేశ్వరం పట్టణ ముదిరాజ్ ల సంఘం నూతన కార్యవర్గాన్ని నియమించారు. ఇందులో మహేశ్వరం గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడుగా కటికల శ్రీనివాస్ ముదిరాజ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోగా. ఉపాధ్యక్షులుగా కాకి పరమేష్, గదగూటి అడియయ్య, కార్యదర్శిగా దిద్దెల శ్రీశైలం, ప్రచార కార్యదర్శిగా కాకి శివ, కోశాధికారిగా మొలగసి మహేష్, కార్యవర్గ సభ్యులుగా కటికల జగన్, మొలగసి చందు, కాకి రాజేష్ లను ప్రకటించారు. ఈ సందర్భంగా ముదిరాజుల మహాసభ రాష్ట్ర ప్రచార కార్యదర్శి కర్రోళ్ల చంద్రయ్య మాట్లాడుతూ..సంఘంలో నూతనంగా ఎన్నికైన నాయకులు ముదిరాజ్ ప్రజలను అన్ని రంగాలలో ముందుకు నడిపించేవిధంగా కృషి చేయాలని కోరారు. సంఘం అధ్యక్షుడు కటికల శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడు తూ...సంఘం పెద్దల సహాయ సహకారాలు తీసుకుని ముదిరాజ్ ల సంక్షేమ కోసం తోడ్పడతానని చెప్పారు. సంఘంలోని కమిటీని కలుపుకుని ముదిరాజ్ ల చైతన్యం కోసం పాటుపడతానని చెప్పారు. ఈ సమావేశంలో కావలి జంగయ్య, కర్రోళ్ల రాములు, కటికల శ్రీహరి, కావలి చంద్రయ్య, కర్రోళ్ల రాజేష్ పాల్గొన్నారు.

## మాజీ ఎంపీ సోలిపేట రామచంద్రారెడ్డి మృతి పట్ల టీటీడీపీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ సంతాపం

హైదరాబాద్, జూన్ 27(తీన్మార్ న్యూస్):

రాజ్యసభ మాజీ సభ్యుడు సోలిపేట రామచంద్రారెడ్డి మృతి పట్ల తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ తన సంతాపాన్ని తెలిపారు. తొలి తరం కమ్యూనిస్టు నేత, తెలంగాణ రైతాంగ పోరాటంలో పాల్గొన్న సోలిపేట రామచంద్రారెడ్డి రాజకీయాలలో మచ్చలేని నాయకునిగా జీవించారని తెలిపారు. సర్పంచ్, సమితి అధ్యక్షునిగా, జిల్లా సహకార బ్యాంక్ అధ్యక్షునిగా, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యేగా, ఎంపీగా పలు హోదాలలో సేవలు అందించారని పేర్కొన్నారు. ఆయన ఆత్మకుశాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నామని అన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని కాసాని జ్ఞానేశ్వర్ తెలిపారు.



# మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధికి తోడ్పడుతాం





- మున్సిపల్ చైర్మన్ కాంటేకార్ మధుమోహన్

మహేశ్వరం, జూన్ 27(తీన్మార్ న్యూస్):

మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధికి తన వంతు తోడ్పడుతానని తుక్కుగూడ మున్సిపల్ చైర్మన్ కంటేకార్ మధుమోహన్ తెలిపారు. తుక్కుగూడ మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధిలో భాగంగా రావిరాల రెండో వార్డులో రూ.7,50,000 సిసి రోడ్డు పనులను ఆయన కౌన్సిలర్ వై. శివకుమార్ గౌడ్ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. రెంట్ సీజన్ నడుస్తున్నందున మున్సిపాలిటీ వ్యాప్తంగా తీర్మానం చేసినటువంటి యూజీడి సీసీ రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు.సిసి రోడ్ మరమ్మత్తు పనులను ఓపెన్ గా ఉన్న మ్యాన్ హోల్ గుర్తించి వాటిని వెంబడే మరమ్మత్తులు చేయాల్సిందిగా సంబంధిత అధికారులకు తెలిపారు. మున్సిపాలిటీలోని శిథిలావస్థలో ఉన్నటువంటి ఇండ్లను గుర్తించి యజమానులకు నోటీసులు జారీ చేసి వాటిని పూర్తిగా తొలగించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు మున్సిపాలిటీలోని ప్రజలు ఇంటి వద్ద ఉన్న చెత్తను ఆటోలకు అందించవలసిందిగా కోరారు. రోడ్డుపైన ఎక్కడ పడితే అక్కడ వేసిన వారిపై కఠిన చర్యలు తప్పవని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాలనీ వాసులు అంతారం ప్రభాకర్ రెడ్డి, కందికంటి అశోక్ , జి. శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## కోచింగ్‌కై దరఖాస్తుకు మరో ఐదురోజులే

- షెడ్యూల్ కులాల స్టడీసర్కిల్ డైరెక్టర్ శ్రీధర్

రంగారెడ్డి, జూన్ 27(తీన్మార్ న్యూస్):

షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖకు చెందిన రాష్ట్ర స్టడీసర్కిల్ నందు సివిల్స్ ప్రిలిమినరీ, మెయిన్స్ (పదినెలల రెసిడెన్షియల్) కోచింగ్ కై దరఖాస్తు చేసుకునేందుకు ఆఖరు తేదీ జూలై రెండవ తేదీ వరకు గడువు ఉందని స్టడీసర్కిల్ డైరెక్టర్ శ్రీధర్ తెలిపారు. ఇప్పటివరకు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి 2300 మంది దరఖాస్తు చేసుకున్నారని అందులో అత్యధికంగా (174మంది) నల్లగొండ జిల్లా నుంచి, వందకు పైగా మంది సూర్యాపేట (150), ఖమ్మం (130), కరీంనగర్ (103), నిజామాబాద్ (103) జిల్లాలనుంచి దరఖాస్తు చేసుకున్నట్లు, డెబ్భై కి పైగా దరఖాస్తులు భద్రాద్రి, జోగులాంబ, మహబూబ్ నగర్, మహబూబాబాద్, మంచిర్యాల, నాగర్ కర్నూల్, పెద్దపల్లి, రంగారెడ్డి, సిద్దిపేట, వరంగల్ జిల్లాల వచ్చాయని తెలిపారు. అతి తక్కువ దరఖాస్తులు మేడ్చల్ (23), మెదక్ (28), జనగాం (30), యాదాద్రి (31) జిల్లాల నుంచి తమకు నమోదయ్యాయని తెలిపారు. రాత పరీక్షను హైదరాబాద్, వరంగల్, నిజామాబాద్ లలో జూలై నెల 9 వ తేదీన నిర్వహిస్తామని తెలిపారు. 100 ప్రశ్నలు కలిగిన జనరల్ స్టడీస్ పరీక్ష, 40 ప్రశ్నలు కలిగిన సి-శాట్ పరీక్ష మొత్తం 140 ప్రశ్నలు కల ఈ పరీక్షను రాసేందుకు సమయం మూడు గంటలు అని తెలియజేశారు. రాత పరీక్షను అప్లై చేసిన అభ్యర్థులు తమకు అనుకూలమైన, ఎంపిక చేసుకున్న నగరం, పట్టణము నందు రాయవచ్చునని తెలిపారు. ఈ పరీక్ష ద్వారా వందమందిని ఎంపిక చేస్తామని, అందులో 75 సీట్లు షెడ్యూల్డ్ కులాల వారికి, 15 సీట్లు వెనుకబడిన తరగతుల వారికీ,10 సీట్లు షెడ్యూల్డ్ తెగల వారికి కేటాయించడం జరిగిందనీ తెలిపారు. మొత్తంలో 33.33% మహిళలకు, 5% వికలాంగులకు చెందుతాయని తెలిపారు. 2022-23వ సంవత్సరంలో 18 మంది ప్రిలిమ్స్ నందు ఉత్తీర్ణులై మెయిన్స్ పరీక్ష రాశారని, అందులో ముగ్గురు ఇంటర్వ్యూకు ఎంపిక అయి ఢిల్లీకి వెళితే ఒకరికి 885 వ ర్యాంకు వచ్చిందని ఐ.ఆర్.ఎస్ (ఇన్ కం టాక్స్) లేదా ఐ.ఆర్.ఎస్ (కస్టమ్స్) పోస్టు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఈ సంవత్సరం మెయిన్స్ కోచింగ్ కొరకు 21 మంది ఎంపిక అయ్యారని, వారికి స్టడీ సర్కిల్ లో కోచింగ్ ఏర్పాటులతో పాటు ఆన్లైన్ సబ్స్క్రిప్షన్లను కూడా ఏర్పాటు చేసి ఒక్కో మెయిన్స్ విద్యార్థిపైన ఒకటిన్నర లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నామని ఒక ప్రకటనలో ఆయన తెలిపారు.కాబట్టి సివిల్ సర్వీసెస్ ఆశావహులైన పట్టభద్రులు, రాష్ట్ర స్టడీసర్కిల్ నందు ప్రవేశం పొందే ఈ అవకాశం వినియోగించుకునేందుకు ప్రవేశపరీక్షకై ఆఖరు తేదీ అయిన జూలై 2వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.ఆన్లైన్ దరఖాస్తుకై www.tsstudycircle.co.in నందు చూసి అప్లై చేసుకోవాలని షె.కు. స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీధర్ తెలిపారు.

## నగరంలోని మార్కెట్లలో కిలో టమాట రూ. 100



- టమాటా కొనాలంటే భయపడుతున్న ప్రజలు
- నిన్న మొన్నటి వరకూ టమాట ధర నేల తాకితే ఇప్పుడూ టమాట ధరకు రెక్కలు వచ్చాయి.

రంగారెడ్డి, జూన్ 27(తీన్మార్ న్యూస్):

టమాట ధర క్రమంగా పెరుగుతోంది. అకాల వర్షాలు, వడగళ్ల వాన కారణంగా దాదాపు 50 శాతం టమోటా పంట నాశనమైంది. దీంతో టమాట దిగుబడి తగ్గింది. దీనితో తెలుగు రాష్ట్రాలతో సహా దేశంలో అనేక రాష్ట్రాల్లో మార్కెట్ కు టమాట రావడం తగ్గిపోయింది. దీంతో మార్కెట్ లో టమాట ధర పెరగడం మొదలైంది. రంగారెడ్డి జిల్లాలో టమాట ధరలు ఆకాశన్నంటుతున్నా యి. ప్రస్తుతం మార్కెట్లో కిలో టమాట రూ.100కి విక్రయిస్తున్నారు. పోయిన వారం టమాట కిలో రూ.60 నుంచి రూ.40 పెరిగింది. సాధారణంగా టమాటా కిలో రూ.20 నుంచి రూ.40 వరకు విక్రయిస్తారు. గత వారం రోజులుగా క్రమేణా ధర పెరుగుతుండడంతో గత వారం రూ.60కి చేరిన ధర ప్రస్తుతం రూ.100కి చేరింది. స్థానికంగా పంటలు లేకపోవడమే టమాట ధర పెరగడానికి ప్రధాన కారణం. జిల్లాలో మార్చి, ఏప్రిల్ నెలల్లో కురిసిన వడగళ్ల వానలు, అకాల వర్షాల కారణంగా కూరగాయల తోటలు నష్టానికి గురయ్యాయి. అధిక ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో కూర గాయలు దిగుబడి దెబ్బతిన్నాయి. రాష్ట్రంలో పంట లేకపోవడంతో వ్యాపారులు ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరు, మదనపల్లె, మహారాష్ట్రలో ఔరంగాబాద్‌ల నుంచి తీసుకెళ్లితే ధరలు పెరుగుతున్నాయి. దీని వల్ల సామాన్య ప్రజల బడ్జెట్ పై తీవ్ర ప్రభంజనం పడింది. అయితే ఇదే సమయంలో టమాట సాగు చేస్తున్న రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. టమాటా ధర ఇదే విధంగా పెరిగితే ఇప్పటి వరకూ వచ్చిన నష్టాన్ని కొంత మేరకు పూడ్చుకోవచ్చని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



## సుస్థిరత పాలన అందించే సత్తా కాంగ్రెస్ పార్టీకే ఉంది

- అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ వైపు
- కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావడం మా లక్ష్యం
- పీసీసీ ప్రధాన కార్యదర్శి డి సాంబయ్య



రఘునాథపల్లి, జూన్ 27(తీన్మార్ న్యూస్):

దేశంలో రాష్ట్రంలో సుస్థిరత పాలన అందించే సత్తా కాంగ్రెస్ పార్టీకే ఉందని అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతున్నారని, భవిష్యత్తు మనదే ఉంటుంది కష్టపడి పని చేయాలని పిసిసి ప్రధాన కార్యదర్శి డి. సాంబయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి రాపోలు రామ్మూర్తి పిలుపునిచ్చారు. మంగళవారం మధ్యాహ్నం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... కుటుంబ పాలన నుంచి తెలంగాణను విముక్తి చేసేందుకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త రాబోయే ఎన్నికల్లో అధికారాన్ని చేపట్టే లక్ష్యంగా పనిచేయాలని వారు సూచించారు. రాసలీల రాజయ్య అవినీతి అక్రమాలకు పాల్పడుతూ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో మహిళల పట్ల అనుచిత వాఖ్యలు చేస్తూ దినదినం ఆయన పట్ల వ్యతిరేకత ఏర్పడిందని ఆయన వైఖరి పట్ల వ్యతిరేకత మొదలైందని వారు తెలిపారు. దళిత మహిళల నవ్యపై అక్రమంగా మాట్లాడడంతో పాటు వ్యభిచారులతో మాట్లాడేయడం బాధాకరమైన విషయం అని అన్నారు. కాంగ్రెస్ గెలుపు కోసం ప్రతి కార్యకర్త ఎన్నికల్లో కష్టపడి పని చేయాలని వారు కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి మళ్లీ పూర్వ వచ్చిందని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో అధికారాన్ని చేపట్టే లక్ష్యంగా పనిచేయాలని, కాబోయే ప్రధాని రాహుల్ గాంధీని తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్ ఇస్మాయిల్, వెంకట్ నాయక్, దుబ్బాక యాదగిరి, గుండా వెంకటయ్య, కడారి రవి, కడారి నాగేశ్వర్, సంపత్ రెడ్డి, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు ప్రముఖులు పాల్గొన్నారు.

## అక్రమంగా అరెస్టు చేసిన సిపిఐ నాయకులను విడుదల చేయాలి

- సిపిఐ మహేశ్వరం నియోజకవర్గ కార్యదర్శి బీ దత్తు నాయక్



మహేశ్వరం, జూన్ 27(తీన్మార్ న్యూస్):

అక్రమంగా అరెస్టు చేసిన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సామిడి శేఖర్ రెడ్డి, పబ్బతి లక్ష్మణ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు వేణులను అర్ధరాత్రి అరెస్టు చేసి రిమాండ్ చేయడం దుర్మార్గమని, తక్షణమే సిపిఐ నాయకులను బేశరతుగా విడుదల చేయాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి. దత్తు నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పేద ప్రజలకు ఇండ్ల స్థలాలు కావాలని, భూ పోరాటం చేయడం నేరమా అని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అక్రమ అరెస్టులతో ప్రజా పోరాటాలను అణిచివేయలేరని, ఎన్ని నిర్బంధాలు చేసిన ప్రజా పోరాటాలు మరింత ఉధృతం అవుతాయని తెలిపారు. కమ్యూనిస్టు నాయకులను అరెస్టులతో భయపెట్టలేరని, ప్రభుత్వం అర్థం చేసుకోవాలన్నారు. పేదవాడికి గుడిసె కావాలని పోరాడటం చేయటం నేరం ఎలా అవుతుందని, ఏ చట్టం కింద అరెస్టు చేశారని ఆయన మరోసారి మండిపడ్డారు.అక్రమ అరెస్టు చేసిన వారిని తక్షణమే బేశరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## సం.18 నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకోవాలి



తలకొండపల్లి, మహేశ్వరం, జూన్ 27(తీన్మార్ న్యూస్):

మండల కేంద్రంలోని సం.18 నిండిన యువతీ,యువకులు ఫామ్ 6 ద్వారా ఓటు నమోదు చేసుకోవాలని తలకొండపల్లి మండల తాహాసిల్దార్ కృష్ణ కోరారు. తాసిల్దార్ కార్యాలయంలో మంగళవారం. బిఎల్.ఓ లతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తాహాసిల్దార్ మాట్లాడుతూ.. బి ఎల్ వోలు ప్రతి ఇంటికి వెళ్లి ఓటరు ఇంట్లో ఉంటున్నాడా లేడా అని తనిఖీ చేయాలన్నారు. ఎవరైనా చనిపోయి ఉంటే ఓటర్ లిస్ట్ నుంచి ఫామ్ 7 ద్వారా తీసివేయాలన్నారు. ఒకరి ఓటు రెండు ప్లేస్ లో ఓటు ఉంటే ఎక్కడ ఉంచుకోవాలని వారి నుంచి వివరాలు సేకరించాలని, వారి ఇష్ట పూర్తిగా ఒకే చోట ఉండేటట్లు నమోదు చేయాలని కోరారు. ఈనెల 30వ తేదీలోగా ఓటర్ లిస్ట్ నమోదూ చేసిన తుది జాబితాను తాహాసిల్దార్ కార్యాలయంలో అప్పగించాలని కోరారు. ఈ సమావేశంలో డిప్యూటీ తహసిల్దార్ సంతోష,సీనియర్ అసిస్టెంట్ బాల వర్ధన్,ఆర్ ఐ. మంజుల,రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ కి సోలో రిలీజ్ కష్టమే

యంగ్ టైగర్ ఎన్టీఆర్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'దేవర'. కొరటాల శివ డైరెక్ట్ చేస్తున్న ఈ సముద్రం బ్యాక్ డ్రాప్ యాక్షన్ డ్రామా పాన్ ఇండియా రేంజులో రిలీజ్ కానుంది. బిగ్గర్ కాన్వాస్, బిగ్గర్ యూనివర్స్ లో దేవర రూపొందుతుంది. అనౌన్స్మెంట్ తోనే హైప్ పెంచిన ఈ మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇప్పటికే నాలుగు షెడ్యూల్స్ ని కంప్లీట్ చేసిన ఎన్టీఆర్, ఆర్ ఆర్ ఆర్ తో వచ్చిన క్రేజ్ ని మరింత పెంచుకునే పనిలో ఉన్నాడు. వచ్చే ఏడాది ఏప్రిల్ 5న దేవర సినిమా రిలీజ్ అవుతున్నట్లు ఇప్పటికే మేకర్స్ అఫీషియల్ స్టేట్మెంట్ ఇచ్చారు. దీంతో తెలుగు నుంచి ఏప్రిల్ 5నే పెద్ద సినిమాలేవి దేవరకి పోటీగా రావట్లేదు. ఇప్పటివరకూ అనౌన్స్ చేసిన వాటిలో కూడా సౌత్ నుంచి పెద్ద సినిమాలు ఏప్రిల్ 5న రిలీజ్ అవ్వట్లేదు. దీంతో ఎన్టీఆర్ కి సోలో రిలీజ్ దొరుకుతుందని అంతా అనుకున్నారు కానీ సడన్ గా హిందీ నుంచి ఒక పాన్ ఇండియా సినిమా ఏప్రిల్ 5న ఆడియన్స్ ముందుకి వస్తున్నట్లు అనౌన్స్ చేసారు. ఇటీవలే ది కేరళ స్టోరీ సినిమాతో సాలిడ్ హిట్ అందుకున్న దర్శకుడు సుదీప్తో సేన్, తన నెక్స్ట్ సినిమా 'బస్తర్'ని అనౌన్స్ చేసాడు. ఈ మూవీని ఏప్రిల్ 5న రిలీజ్ చెయ్యనున్నారు. ది కేరళ స్టోరీ సినిమాతో నార్త్ లో సుదీప్తో సేన్ కి క్రేజ్ పెరిగింది, అతని నుంచి సినిమా వస్తుంది అంటే నార్త్ బెల్ట్ లో మంచి థియేటర్స్ లభించే అవకాశం ఉంది. 16 కోట్ల బడ్జెట్ తో 230 కోట్లు రాబట్టాడు అంటే సుదీప్తో సేన్ ది కేరళ స్టోరీ సినిమాతో ఎంత పెద్ద హిట్ కొట్టాడో అర్థం చేసుకోవచ్చు. ప్రస్తుతం నార్త్ లో ఉన్న ఒక ట్రెండ్ ని దృష్టిలో పెట్టుకొని చూస్తే బస్తర్ సినిమాకి ఎక్కువ థియేటర్స్ లభించే అవకాశం ఉంది. దీంతో దేవర సినిమాకి బస్తర్ నుంచి థియేటర్స్ విషయంలో పోటీ ఎదురయ్యే ఛాన్స్ ఉంది.

## ఉస్తాద్ భగత్ సింగ్ సినిమా పూర్తి రీమేక్ కాదు



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ మరియు హరీష్ శంకర్ కాంబినేషన్ లో వస్తున్న సినిమా ఉస్తాద్ భగత్ సింగ్. ఈ సినిమాలో శ్రీలీల హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమా షూటింగ్ కొంత భాగం పూర్తి అయింది.పవన్ కళ్యాణ్ వారాహి యాత్రలో బిజీగా ఉండటంతో ఈ సినిమా షూటింగ్ ఆలస్యం కానున్నట్లు సమాచారం.అయితే ఈ సినిమా తమిళ సినిమా అయిన తేరి సినిమాకు రీమేక్ అని గతంలో వార్తలు బాగా వైరల్ అయ్యాయి.అయితే ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాకు రచయితగా పని చేస్తున్న దశరథ్ ఈ సినిమా పై పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ కు వున్న అనుమానాలను తీర్చేసాడని సమాచారం. ఒక యూట్యూబ్ ఛానల్ కు ఇంటర్వ్యూ ఇచ్చిన దశరథ్ తేరి సినిమా నుంచి కేవలం బేస్ లైన్ ను మాత్రమే హరీష్ శంకర్ తీసుకున్నారని పూర్తిగా సొంత కథతోనే ఈ సినిమా తెరకెక్కుతోందని ఆయన చెప్పుకొచ్చారు.కథ పూర్తిగా ఎంతో డిఫరెంట్ గా ఉంటుందని ఆయన తెలిపారు.ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాలో పవన్ కళ్యాణ్ పోలీస్ పాత్రలో కనిపించబోతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే విడుదల చేసిన గ్లింప్స్ అదిరిపోయింది. ఆ గ్లింప్స్ కు దేవిశ్రీ ఇచ్చిన బాక్గ్రౌండ్ మ్యూజిక్ కూడా ఎంతగానో అలరించింది. పవన్ కళ్యాణ్ వారాహి యాత్ర పూర్తి కాగానే వరుస షూటింగ్ లతో ఎంతో బిజీ కానున్నారు. పవన్ చేస్తున్న సినిమాలపై అంచనాలు భారీగా పెరుగుతున్నాయి. పవన్ నటిస్తున్న వరుస సినిమాలు విజయం అందుకోవాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు.పవన్ కళ్యాణ్ తో సినిమా చేయాలనీ టాలెంట్ వున్న యంగ్ డైరెక్టర్లు ఎంతో ఆసక్తి గా ఎదురు చూస్తున్నారు.. పవన్ కళ్యాణ్ కెరీర్ లో విభిన్నంగా ఉండే పాత్రలనీ ఎంచుకుంటున్నట్లు సమాచారం.. పవన్ కళ్యాణ్ కథలో వైవిధ్యం ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. స్ట్రెయిట్ సినిమాలకు పవన్ ఎక్కువగా ప్రాధాన్యత ఇస్తున్నారు. పవన్ త్వరలో మరిన్ని కొత్త సినిమాలను ప్రకటించే అవకాశం ఉందని తెలుస్తోంది

## పఠాన్ రికార్డులని బద్దలు కొట్టడానికి వస్తున్న ఫైటర్

2023 జనవరి 25న ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులని కదిలించిన 'పఠాన్' సినిమా రిలీజ్ అయ్యింది. కింగ్ ఖాన్ షారుఖ్ తన రీఎంట్రీని రీసౌండ్ వచ్చేలా వినిపించాడు. యష్ రాజ్ స్పై యూనివర్స్ లో భాగంగా తెరకెక్కిన పఠాన్ సినిమా వెయ్యి కోట్లు రాబట్టి సెన్సేషన్ క్రియేట్ చేసింది. నార్త్ ఇండియాలో హిందీ బెల్ట్ లో అత్యధిక కలెక్షన్స్ రాబట్టిన సినిమా పఠాన్ చరిత్రకెక్కింది. ఈ రేంజ్ హిట్ ని ట్రేడ్ వర్గాలు కూడా ఊహించి ఉండరు. పఠాన్ సినిమా షారుఖ్ కే కంబ్యాక్ కాదు కష్టాల్లో ఉన్న బాలీవుడ్ బాక్సాఫీస్ కి కూడా ప్రాణం పోసింది. ఈ ఒక్క హిట్ తో మొత్తం బాలీవుడ్ ఊపిరి తీసుకుంది అంటే పఠాన్ హిట్ అవ్వడం ఎంత ఇంపార్టెంట్ అనేది అర్థం చేసుకోవచ్చు. సింపుల్ గా చెప్పాలి అంటే సౌత్ సినిమాల దాడి నుంచి బాలీవుడ్ బాక్సాఫీస్ ని పఠాన్ కాపాడింది. పఠాన్ రికార్డులని బ్రేక్ చెయ్యడానికి, బాలీవుడ్ బిగ్గెస్ట్ హిట్ గా నిలవడానికి 'హృతిక్ రోషన్' నటిస్తున్న 'ఫైటర్' సినిమా రిలీజ్ కాబోతోంది. పఠాన్ రిలీజ్ అయిన జనవరి 25నే ఫైటర్ సినిమా రిలీజ్ కాబోతోంది. పఠాన్ మూవీని డైరెక్ట్ చేసిన సిద్ధార్థ్ ఆనంద్ ఫైటర్ ని కూడా తెరకెక్కిస్తుండడం విశేషం. ఫైటర్ సినిమాలో హృతిక్ రోషన్ 'ఫైటర్ జెట్ పైలట్'గా కనిపించనున్నాడు. దీపికా హీరోయిన్ గా నటిస్తున్న ఈ మూవీలో ఇండియన్ స్క్రీన్ పైన ఇప్పటివరకూ చూడని యాక్షన్ ఎపిసోడ్స్ ని చూడబోతున్నామట. ఇప్పటికే దాదాపు షూటింగ్ పార్ట్ కంప్లీట్ చేసుకున్న ఫైటర్ సినిమా కోసం సినీ అభిమానులు ఈగర్ గా వెయిట్ చేస్తున్నారు. 2023 జనవరి 25న పఠాన్ క్రియేట్ చేసిన రికార్డ్స్ ని 2024 జనవరి 25న బ్రేక్ చెయ్యడానికి ఫైటర్ వస్తున్నాడు.

# విజయ్ దేవరకొండతో ఎంగేజ్మెంట్ చేసుకోబోతోందా?



విజయ్ దేవరకొండ మధ్య సంథింగ్ సంథింగ్ ఉందంటూ పలు వార్తలు వినిపిస్తూనే ఉన్నాయి.. ముఖ్యంగా గీతాగోవిందం సినిమాతో ఈ జంట ప్రేక్షకులను మెప్పించిన ఆ తర్వాత డియర్ కామ్రేడ్ సినిమాతో మరింత పాపులారిటీ సంపాదించింది. సినీ ఇండస్ట్రీలో గత కొద్ది రోజుల క్రితమే నటుడు శర్వానంద్ కూడా వివాహం చేసుకొని ఒక ఇంటి వారయ్యారు. ఇప్పుడు తాజాగా వరుణ్ తేజ్, లావణ్య త్రిపాఠి కూడా వివాహం చేసుకోబోతున్నారు. వీరి బాటలోనే రష్మిక ,విజయ్ దేవరకొండ కూడా త్వరలోనే ఎంగేజ్మెంట్ చేసుకోబోతున్నట్లు టాలీవుడ్ లో వార్తలు వినిపిస్తున్నాయి. విజయ్ దేవరకొండకు లేడీ ఫ్యాన్ ఫాలోయింగ్ కూడా భారీగానే ఉన్నది.గత కొంతకాలంగా విజయ్, రష్మిక తో ప్రేమలో ఉన్నారని ఒకరిపై మరొకరికి ఎంతో ప్రేమ ఉందని వీరిద్దరూ కలిసి పలు రకాల వెకేషన్స్ కి వెళ్లడం రెస్టారెంట్ లో కనిపించడం వంటివి తరచూ జరుగుతూనే ఉంది.దీంతో ఇరువురు కుటుంబ సభ్యులకు కూడా వీరి పెళ్లికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారనే వార్తలు వినిపిస్తున్నాయి. తాజాగా వీరిద్దరి గురించి కూడా సోషల్ మీడియాలో ఈ వార్తలు వైరల్ గా మారుతున్నాయి. త్వరలోనే రష్మిక ,విజయ్ దేవరకొండ వివాహం జరపాలని ఇరువురు కుటుంబ సభ్యులు వీరి మీద ఒత్తిడి తెస్తున్నట్లు సమాచారం. అయితే ఈ ఏడాది ఎంగేజ్మెంట్ చేసుకున్న తర్వాత వచ్చే ఏడాది రష్మిక, విజయ్ దేవరకొండ వివాహం చేసుకోబోతున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఈ విషయం తెలిసి అటు రష్మిక అభిమానులు విజయ్ దేవరకొండ అభిమానులు కూడా తెగ సంబరపడిపోతున్నారు. మరి ఈ విషయంపై ఎవరు క్లారిటీ ఇస్తారనే విషయంపై తెలియాల్సి ఉంది. పుష్ప-2 సినిమాతో బిజీగా ఉంది రష్మిక విజయ్ దేవరకొండ కూడా ఖుషి చిత్రంతో బిజీగా ఉన్నారు.

PRINTED BY **S.S PRINTING PRESS,** PUBLISHED BY **REDDY SHEKAR** ON BEHALF OF **S.S PRINTING PRESS** OWNED BY MD.ALI, PRINTED AT **S.S PRINTING PRESS** H. No 7-127, MAIN ROAD MULUGU, OPP: RTC BUS STAND, MULUGU MANDAL, MULUGU DISTRICT, PUBLISHED AT H. No 3-184 VENKATAPUR, VENKATAPUR MANDAL, MULUGU District, 506352,TELANGANA. EDITOR **REDDY SHEKAR**, TITLE CODE : **TELTEL 02048**, Ph No. 9966847463. EMAIL : TEENMAARDESK@GMAIL.COM